
https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 7 | సంచిక 234 | కర్నూలు | సోమవారం, 8 జనవరి 2024 | పేజీలు 8 | వెల రూ. 5,00

Published from Kurnool | Vijayawada | Ananthapuramu | Kadapa | Chittoor | Nellore | Prakasham | East Godavari | West Godavari | Hyderabad



# జనవరి 13 నుంచి ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం

**దిల్లీ, జనవరి 7 (శ్రీచక్ర) :**

ఈ ఏడాది ఏప్రిల్-మేలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణ కోసం కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు ఇప్పటికే ప్రారంభించింది. రాజకీయ పార్టీలు కూడా ముమ్మర ప్రచారానికి సిద్ధమవుతున్నాయి. జనవరి 13 నుంచి ప్రధాని నరేంద్ర మోదీ ఎన్నికల ప్రచారం మొదలుపెట్టనున్నట్లు తెలుస్తోంది. బిహార్‌లో జరగనున్న బహిరంగ సభతో దేశవ్యాప్త ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బిహార్‌లోని 40 స్థానాల్లో గెలుపు కోసం భాజపా విస్తృత ప్రణాళికలు రచించింది. బహిరంగ సభలతో ముమ్మర ప్రచారం చేపట్టనుంది. జనవరి 13న రాష్ట్ర పర్యటనతోనే ఎన్నికల ప్రచారానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. రాష్ట్రంలోని బేగూసరాయ్, బెతియా, ఔరంగాబాద్‌లలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొననున్నారు. పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలతో ఎన్నికల ప్రచారాన్ని మొదలు పెట్టనున్నట్లు తెలిపాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డాలు కూడా వచ్చే రెండు నెలల్లో బిహార్‌లో అనేక సభల్లో పాల్గొననున్నారు. జనవరి 15 తర్వాత ముమ్మర ప్రచారం ఉంటుందని సమాచారం. సీతామఢి, మధేపురా, నలందాల్లో అమిత్‌షా పాల్గొననుండగా సీమాంచల్‌లో జేపీ నడ్డా పర్యటించనున్నారు. ఇదిలాఉంటే, కేంద్రంలో భాజపాను7 ఎదుర్కొనేందుకు విపక్ష పార్టీ కూటమి ఇండియాలో బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ కీలకంగా వ్యవహరిస్తున్నారు. విపక్షాల తరఫున ప్రధానమంత్రి అభ్యర్థి రేసులోనూ నీతీశ్ ఉన్నట్లు వార్తలు వినిపిస్తోన్న విషయం తెలిసిందే.



# భవిష్యత్‌లో మనిషి జీవించే కాలం పెరగొచ్చు


- ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

**సూళ్లూరుపేట ప్రతినిధి, జనవరి 7 (శ్రీచక్ర) :**



రాబోయే రోజుల్లో మనిషి జీవించే కాలం పెరిగే అవకాశం ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ తెలిపారు. విద్యా, వైద్య, ఫార్మా రంగాల్లో జరుగుతున్న పరిశోధనలు భవిష్యత్తులో వచ్చే వినూత్న ఆవిష్కరణలతో పాటు జీవన ప్రమాణ రేటు కూడా పెరిగే అవకాశం ఉందని అన్నారు. శరీరంలో పాడైన అవయవాలను, చనిపోయే దశలో ఉన్న జీవ కణాలను మార్చటం ద్వారా మనిషి 200 నుండి 300 యేళ్లు జీవించే వీలు వుంటుందని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ తెలిపారు.

# ఆదిత్య-ఎల్1' విజయవంతం



**సూళ్లూరుపేట ప్రతినిధి, జనవరి 7 (శ్రీచక్ర) :**

సూర్యుడిని అధ్యయనం చేసేందుకు నింగిలోకి దూసుకెళ్లిన ఆదిత్య-ఎల్1 తన గమ్యస్థానాన్ని విజయవంతంగా చేరుకుంది. ఈ స్పేస్‌క్రాఫ్ట్‌ను తుది కక్ష్యలోకి ప్రవేశపెట్టేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) శనివారం చేపట్టిన కీలక ఘట్టం ఫలించింది. భూమి నుంచి సూర్యుని దిశగా 15 లక్షల కిలోమీటర్ల దూరంలోని లగ్రాంజ్ పాయింట్ చుట్టూ ఉన్న హాలో కక్ష్యలోకి దీన్ని పంపించారు. ఇక్కడి నుంచి ఇది నిరంతరం సూర్యుడిని పర్యవేక్షిస్తుంది. సౌర వాతావరణాన్ని లోతుగా అధ్యయనం చేయడం 'ఆదిత్య ఎల్1' లక్ష్యం. భారత్ తరఫున సూర్యుడిని పరిశోధించేందుకు ఇస్రో చేపట్టిన తొలి మిషన్ ఇదే కావడం గమనార్హం.

# ప్రపంచ ఆరోగ్య సలహాదారుగా ఖమ్మం జిల్లా వాసి

**ఖమ్మం, జనవరి 7 (శ్రీచక్ర) :**

ఖమ్మం పట్టణవాసికి అరుదైన గౌరవం దక్కింది. నగరానికి చెందిన ఐఏఎస్ అధికారి అడపా కార్తీక్ ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆసియా విభాగంలో సలహాదారుగా నియమితులయ్యారు. ఎంబీబీఎస్ పూర్తి చేసిన కార్తీక్ 2007లో ఐఏఎస్ టాపర్‌గా నిలిచారు. అనంతరం పంజాబ్ కేడర్‌కు వెళ్లి అంచెలంచెలుగా ఎదిగాడు. ప్రస్తుతం అక్కడే ఆరోగ్యశాఖ ప్రత్యేక కార్యదర్శి హోదాలో విధులు నిర్వహిస్తున్నారు. ఉద్యోగం చేస్తున్న సమయంలోనే అమెరికాలోని నార్త్ కరోలినా విశ్వవిద్యాలయంలో క్యాన్సర్ నిర్మూలన అంశంపై పీహెచ్‌డీ పూర్తి చేశారు. ప్రస్తుతం దిల్లీలోని సౌత్ బ్లాక్‌లో ఉన్న ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రాంతీయ కార్యాలయంలో రెండేళ్ల పాటు సలహాదారుగా బాధ్యతలు తీసుకోనున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సలహాదారుగా కార్తీక్ నియామకం పట్ల అతని బంధువులు, ఖమ్మం జిల్లా వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పరామర్శించిన మాజీ గవర్నర్ నరసింహన్ దంపతులు

**హైదరాబాద్, జనవరి 7 (శ్రీచక్ర) :**



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కే చంద్రశేఖర్‌రావును రాష్ట్ర మాజీ గవర్నర్ నరసింహన్ దంపతులు పరామర్శించారు. ఆదివారం మధ్యాహ్నం నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి చేరుకున్న నరసింహన్ దంపతులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్వాగతం పలికారు. అనంతరం కేసీఆర్‌ను పరామర్శించిన నరసింహన్ దంపతులు.. ఆ తర్వాత బీఆర్ఎస్ అధినేత కుటుంబంతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. కాగా, కేసీఆర్ గత నెలలో బాత్రూమ్‌లో జారిపడటంతో తుంటి ఎముక విరిగింది. దాంతో యశోద ఆస్పత్రి వైద్యులు ఆయనకు సర్జరీ చేసి నాలుగు వారాల విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. అప్పటి నుంచి ఆయన నందినగర్‌లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ క్రమంలో పలువురు ప్రముఖులు ఆయనను పరామర్శించేందుకు వస్తున్నారు. గురువారం ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డి కూడా కేసీఆర్‌ను పరామర్శించి వెళ్లారు. మాజీ గవర్నర్ నరసింహన్ దంపతులు కేసీఆర్‌ను పరామర్శించేందుకు వచ్చిన సందర్భంగా మాజీ మంత్రులు వేముల ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కొప్పుల ఈశ్వర్, ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, బీబీ పాటిల్ తదితరులు కూడా అక్కడికి వచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, గవర్నర్ హోదాలో నరసింహన్ అందించిన సంపూర్ణ సహకారం చర్చకు వచ్చిన సందర్భంలో.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి ధన్యవాదాలు తెలిపారు. మరోవైపు తమ నివాసానికి వచ్చిన అతిథులను కేసీఆర్ దంపతులు నిండు మనసుతో సత్కరించారు. వారికి పట్టువస్త్రాలు సమర్పించి సంప్రదాయ పద్ధతిలో అతిథి మర్యాదలు చేశారు. కేసీఆర్ దంపతులు చూపించిన ఆదరాభిమానాలకు నరసింహన్ దంపతులు అభినందనలు తెలిపారు.

# మంగళగిరి ఆలయాల్లో నారా లోకేశ్ కుటుంబం ప్రత్యేక పూజలు



టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ మంగళగిరిలోని ప్రముఖ ఆలయాలను కుటుంబసమేతంగా సందర్శించారు. ఈ ఉదయం తల్లి భువనేశ్వరి, భార్య బ్రాహ్మణి, తనయుడు దేవాన్ష్‌తో కలిసి నారా లోకేశ్ మంగళగిరిలోని ప్రముఖ దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. ముందుగా మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రదక్షిణలు చేశారు. పండితుల వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారికి కిరీటం అలంకరించి, చెంచులక్ష్మి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. శివాలయంలో భక్తిశ్రద్ధలతో పూజలుచేశారు. అనంతరం పానకాల లక్ష్మీనరసింహస్వామి మెట్లపూజ చేశారు. మెట్ల మార్గంలో వెళ్లి పానకాల స్వామిని దర్శించుకున్నారు. కొండపైన ఉన్న రాజ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు. రాజ్యలక్ష్మీ అమ్మవారి సన్నిధిలో పూజలు చేసి, పట్టువస్త్రాలు సమర్పించి, వేదపండితుల ఆశీర్వచనం అందుకున్నారు.

# పశ్చిమ గోదావరి జిల్లా ఆచంటలో రా కదిలిరా సభ



పశ్చిమ గోదావరి జిల్లా ఆచంటలో నిర్వహించిన రా కదలిరా సభలో టీడీపీ అధినేత చంద్రబాబు సీఎం జగన్ పై ధ్వజమెత్తారు. నేను చెప్పిన ఈ ఎమ్మెల్యేలను మార్చే దమ్ముందా నీకు? అంటూ సీఎం జగన్ కు సవాల్ విసిరారు. "ఆచంట ఎమ్మెల్యే... రొయ్యల చెరువు తవ్వాలంటే ముడుపులు ఇవ్వాల్సిందే. ఇంటి స్థలం కోసం రూ.50 వేల నుంచి లక్ష రూపాయల వరకు లంచం చెల్లించుకోవాలి. ఇళ్లు కట్టుకోవాలన్నా లంచం తప్పదు. తణుకు ఎమ్మెల్యే... ఎర్రిపప్ప... సొంత ఊళ్లో రైతులకు ధాన్యం సంచులు ఇవ్వలేని ఈ ఎర్రిపప్పను ఏమనాలో అర్థం కావడంలేదు. నియోజకవర్గంలో ఏ నిర్మాణం జరగాలన్నా ఐదు శాతం ఈయనకు చెల్లించాలి. టీడీఆర్ బాండ్ల విషయంలో కుంభకోణం తణుకు నుంచే ప్రారంభమైంది. రాష్ట్రమంతా ఆ కుంభకోణం పాకిపోయింది... ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండండి. టీడీఆర్ బాండ్ల కుంభకోణం మీ అవినీతిని కక్కించే బాధ్యత టీడీపీ-జనసేన ప్రభుత్వం తీసుకుంటుంది. తాడేపల్లి ఎమ్మెల్యే... చిల్లరకొట్టు పెట్టేశాడు. బిల్డింగ్ కట్టాలన్నా ట్యాక్స్ కట్టాల్సిందే. లే అవుట్ వేయాలన్నా ట్యాక్స్ కట్టాల్సిందే. అన్నింటికీ ట్యాక్సులే. భీమవరంలో గజదొంగ ఉన్నాడు. మామూలు దొంగ కాదు... రూ.52 కోట్ల విలువైన భూమిని కొట్టేశాడు. జగన్ రుషికొండను కొట్టేసి రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టేస్తే... ఇక్కడ భీమవరం ఎమ్మెల్యే కూడా ప్యాలెస్ కట్టేస్తున్నాడు. జగన్ తో పోటీ పడుతున్నాడు. పేదలకు ఇళ్లు కట్టరు కానీ వీళ్లు మాత్రం ప్యాలెస్ లు కట్టుకుంటున్నారు. నరసాపురంలో ఇంకొకాయన ఉన్నాడు. ఆయన పేరుకు తగ్గట్టే నియోజకవర్గాన్ని ప్రసాదం మాదిరిగా మింగేస్తున్నాడు. ఆయనొక ఎమ్మెల్యే... పేదలకు ఇళ్ల పట్టాల కోసం తక్కువ ధరకు భూములు కొని మొత్తం వెంచర్లు వేసి అమ్మే పరిస్థితికి వచ్చాడు. గోదావరి ఏటి గట్టు ఆధునికీకరణలో నాసిరకం పనులు చేసి రూ.15 కోట్లు మింగేశాడు. వీళ్లు ఎమ్మెల్యేలు...! ఇప్పుడు అడుగుతున్నా... జగన్ మోహన్ రెడ్డి నీకు ధైర్యం ఉందా? ఈ ఎమ్మెల్యేలను మార్చుతావా? నువ్వు చేయలేవు, అదీ నీ పరిస్థితి" అంటూ చంద్రబాబు విమర్శనాస్త్రాలు సంధించారు.

# కర్నూలు బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గాడి అరుణ్ కుమార్



**కర్నూలు, జనవరి 7 (శ్రీచక్ర) :**

బిఎస్పి పార్టీ తరఫున కర్నూల్ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కర్నూల్ పట్టణానికి చెందిన గాడి అరుణ్ కుమార్ నీ బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భక్కా పరంజ్యోతి, సెంట్రల్ కమిటీ కోఆర్డినేటర్ బాలయ్య, రాయలసీమ కోఆర్డినేటర్ మల్లకల్ సమక్షంలో విజయవాడలోని రాష్ట్ర కార్యాలయం నందు శనివారం ప్రకటించి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. నాపై ఎంతో నమ్మకంతో విశ్వాసంతో కర్నూలు అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షులు భక్కా పరంజ్యోతికి, సెంట్రల్ కోఆర్డినేటర్ బాలయ్యకి, రాయలసీమ కోఆర్డినేటర్ మల్లకల్కి కర్నూల్ జిల్లా మరియు నియోజకవర్గం నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలియజేసుకుంటున్నాను.

# బసలదొడ్డి ఎంపీటీసీ అంజినయ్య మృతి

**పెద్దకడబూరు, జనవరి 7 (శ్రీచక్ర) :**



పెద్దకడబూరు మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామానికి చెందిన ఎంపీటీసీ సభ్యులు గవిగట్టు అంజినయ్య ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడు గత వారం రోజు లుగా అనారోగ్యంతో బాధపడుతున్నట్లు, నాలుగు రోజుల క్రితం చికిత్స కోసం కర్నూలు ఆసుపత్రిలో చేర్పించారు. ఎంపీటీసీ అంజినయ్య కర్నూలులో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందారు. ఎంపీటీసీ మృతితో బసలదొడ్డి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. రాజకీయ పార్టీలకు అతీతంగా అంజినయ్య మృతికి పలువురు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# తలసేమియా వ్యాధితో విద్యార్థినీ మృతి

**పెద్దకడబూరు, జనవరి 7 (శ్రీచక్ర) :**



పెద్దకడబూరు గ్రామంలోని శ్రీ బాలవికాస్ యుపీ స్కూల్ లో నాల్గవ తరగతి చదువుతున్న కేజీ లలిత (10) తలసేమియా వ్యాధితో ఆదివారం మృత్యువాత పడ్డారు. గ్రామంలోని వీరేష్, పార్వతీల కుమార్తె అయిన లలిత పుట్టినప్పటి నుండి తలసేమియా వ్యాధితో బాధపడుతుంది. తల్లిదండ్రులు చిన్నారికి కర్నూలు చికిత్స చేయించారు. ఇటీవలే చికిత్స నిమిత్తం కర్నూలు ఆసుపత్రికి తీసుకెళ్లారు. లలిత చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందారు. దీంతో తల్లిదండ్రులు, బంధువులు శోక సముద్రంలో మునిగిపోయారు. పాఠశాల యాజమాన్యం విశ్వనాథ్ రెడ్డి, ఇందిర, ఉపాధ్యాయులు లలిత మృతి పట్ల తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# మధ్యంతర భృతి ప్రకటించాలి

- ఆర్జేయూపీ రాష్ట్ర అధ్యక్షులు డా.గునిశెట్టి శ్రీనివాసులు




**కడప, జనవరి7(శ్రీచక్ర) :**

రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయ, పెన్షనర్లకు మధ్యంతర భృతి (ఐ.ఆర్) వెంటనే ప్రకటించాలని రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు డా.గునిశెట్టి శ్రీనివాసులు అన్నారు.ఆర్జేయూపీ భుజంగరావు స్మారక టీచర్స్ హోంలో కడప జిల్లా అధ్యక్షుడు ఎ.ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యస్.ఎమ్.షరీఫ్ మాట్లాడుతూ జులై 2023 నుండీ 12వ పీఆర్సీ అమలు చేయాల్సి ఉందని, ఆరు నెలల క్రిందట జులై 2023న పీఆర్సీ కమిషనర్ ను నియమించినా, ఇప్పటి వరకు ఆ కమిటీ ఏ కార్యక్రమాలు చేపట్టలేదని అన్నారు. గత పీఆర్సీలో కూడా ఏమాత్రం ఉద్యోగులకు న్యాయం జరగ లేదని, ఈ పీఆర్సీలో అయినా న్యాయం చేయాలనీ కోరారు. జిల్లా గౌరవాధ్యక్షుడు ఓబులరెడ్డి మాట్లాడుతూ.. ఎంతో కాలంగా పెండింగ్ లో పెట్టిన ప్రావిడెంట్ ఫండ్, ఏ.పి.జి.ఎల్.ఐ లోన్లు, సరెండర్ లీవు బిల్లులు, కరవు భత్యం బకాయిలు మొదలగు ఆర్థిక బకాయిలు అన్నీ "సెప్టెంబర్ 2023 లోపల చెల్లిస్తాం" అని చెప్పిన ప్రభుత్వం నేటికీ చెల్లించలేదని, వెంటనే చెల్లించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీ, దాడి ఆంజనేయులు, టీచర్స్ హోం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బండారు రాజగోపాల్, వెంకటసుబ్బయ్యలు, రాష్ట్ర మహిళా కన్వీనర్ పసుపులేటి అనసూయాదేవి,సీనియర్ నాయకులు వీరన్న తదితరులు మాట్లాడారు.

# అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వ మొండి వైఖరి వీడాలి

- సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు డిమాండ్
- కలెక్టరేట్ ఎదుట నిరాహార దీక్ష జీవో ప్రతులు దహనం

**కడప సిటీ, జనవరి7(శ్రీచక్ర) :**

అంగన్వాడీలతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కొనసాగిన చరిత్ర లేదని, ప్రభుత్వ మొండి వైఖరి వీడాలని సిఐటియు ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్, నాగ సుబ్బారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం సమ్మె 27వ రోజుకు చేరుకుంది. కలెక్టరేట్ ఎదుట 24 గంటల నిరాహార దీక్షలు చేపట్టారు. దీక్షలను నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని,సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలని డిమాండ్ల సాధన కోసం 27 రోజులుగా సమ్మె చేస్తున్నామని ప్రభుత్వం మాత్రం సమ్మెను ఏవిధంగానైనా విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నించడం శోచనీయమన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని చెబుతూనే మరోవైపు అన్ని సమస్యలు పరిష్కరించాం అయినా సమ్మె చేస్తున్నారని అంగన్వాడీలపై తప్పుడు ప్రచారం చేయడం దుర్మార్గం అన్నారు. హామీలు అమలు చేయకుండా ఎస్మాప్రయోగిస్తామని భయాందోళన కు గురి చేయడం సబబు కాదన్నారు. ప్రభుత్వ తాటాకు చప్పుళ్ళకు భయపడేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వం ఎన్ని కుతంత్రాలు చేసినా వెనుకడుగు వేసేది లేదని ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకుని హామీలను సాధించుకుంటామని పేర్కొన్నారు. ఎస్మా ప్రయోగించే ఒదుకు తీసుకుని వచ్చిన జీవో నంబర్ 2 ప్రతులను దగ్ధం చేశారు. దీక్షలో అంగన్వాడీ వర్కర్లు వారి పిల్లలు కూడా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. లక్ష్మీదేవి, అర్బన్ ప్రాజెక్టు కార్యదర్శి అంజనీదేవి, నాయకురాలు దీప, వసుంధర, వినీల, రమా, పోలమ్మ, వరలక్ష్మి, సిపిఎం నగర కార్యదర్శి రామ మోహన్, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, ఏఐటిసి నగర నాయకులు మద్దిలేటి పాల్గొన్నారు. దీక్షలను ఉద్దేశించి మాట్లాడుతు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మనోహర్ మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లలు వారి పిల్లలతో కలిపి దీక్షలో కూర్చున్న ప్రభుత్వ మొండి వైఖరి మారలేదు అన్నారు.



# అరాచక పాలనకు బాధ్యున్ని కాకూడదనే బయటకు

- జగన్‌ను ఎమ్మెల్యేలు కలవలేని పరిస్థితి
- ఆర్థిక మంత్రికి అప్పుల వివరాలు తెలిదు
- నా రాజకీయ చరిత్రలో ఇటువంటి పాలన చూడలేదు
- టీడీపీ నేత, ఎమ్మెల్సీ రామచంద్రయ్య



**కడప, జనవరి7(శ్రీచక్ర) :**

రాష్ట్రంలో ప్రజాస్వామ్యం చిన్నాభిన్నం అయితే, రాజ్యాంగబద్ధంగా పాలన జరగకపోతే, ప్రజాస్వామ్య విలువలు కలిగిన వ్యక్తిగా, అరాచక పాలనకు బాధ్యున్ని కాకూడదనే, వైసీపీని వీడి టిడిపిలోకి వచ్చానని ఎమ్మెల్సీ రామచంద్రయ్య జగన్ పాలనను సుతి మెత్తగా తప్పు పట్టారు. కో-ఆపరేటివ్ కాలనీ లోని ఆయన నివాసంలో ఆదివారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ ప్రజలకు ఇచ్చిన మాట ఒకటి, పరిపాలన మరోలా ఉందన్నారు. రాజకీయ కుటుంబం నుండి తాను రాజకీయాల్లోకి రాకపోయినా, రాజకీయ విలువలతో ఎన్నో పదవుల్లో కొనసాగా నని,వైసీపీలో అలాగే కొనసాగితే తన విలువలు కోల్పోవడం జరుగుతుందనే, వైసీపీని వీడే నిర్ణయం తీసుకోవడం జరిగిందని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఎమ్మెల్యేలు కలవలేని పరిస్థితి అని, తాను కలిసి పాలన పరిస్థితిపై చెప్పాలని ప్రయత్నించి నా జగన్ మాట్లాడే స్థితిలో లేరన్నారు. తాను వైసీపీలో ఉన్నప్పుడు సమర్థుడుగా, పార్టీని వీడితే అసమర్థుడిగా ఆ పార్టీ నాయకులు విమర్శించడం మంచిది కాదన్నారు. రాజకీయాల్లో వయసుతో పనిలేదని, సుపరిపాలన అందించే జ్ఞానం కలిగి ఉంటే సరిపోతుంది అని వైసిపి నాయకుల విమర్శలను ఆయన తిప్పి కొట్టారు. ప్రభుత్వం కోర్టులో వేసిన దావాలకు ప్రజాధనం ఖర్చు చేస్తుందన్నారు. ఉద్యోగుల జీతాలకు ప్రభుత్వ ఖజానాలో డబ్బు లేదని, అప్పు చేసిన 13 లక్షల కోట్లు ఎలా తీరుస్తారని ఆయన ప్రశ్నించారు. రాజకీయ చరిత్రలో ఇటువంటి పాలనను తాను ఎన్నడూ చూడలేదన్నారు.రాష్ట్రంపై ఉన్న అప్పు ఎంత అన్నది తెలియక, మంత్రిగా రాష్ట్ర ఆర్థిక మంత్రి కొనసాగుతున్నారని విమర్శించారు. జనాలు తోలుకోవడమేనా సాధికార బస్సు యాత్ర అని ఆయన నిలదీశారు. మంచి పాలన అందిస్తే, ప్రజలు ఆదరిస్తారని, లేదంటే బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. హరి ప్రసాద్ మాట్లాడుతూ చంద్రబాబు పాలనలోనే రాష్ట్రం బాగుపడుతుందనే, సి ఆర్ సి టిడిపిలోకి వచ్చారని, రానున్న ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయమన్నారు. ఈ సమావేశంలో నగర అధ్యక్షుడు శివకొండారెడ్డి పాల్గొన్నారు.

# విజయవంతంగా భవిష్యత్తుకు గ్యారంటీ



**కడప, జనవరి 7 (శ్రీచక్ర) :**

చెన్నూరు మండలం, ఓబులంపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ కమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పుత్త నరసింహారెడ్డి గారి ఆదేశాల మేరకు యూనిట్ ఇంచార్జ్ ముండ్ల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించటం జరిగినది,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధిలో, సంక్షేమం రెండింటిలో ముందుకు వెళ్లాలి ,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు గారు, మిని మానిఫెస్ట్ ద్వారా సూపర్ 6 పథకాలను ప్రకటించారు,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో కుటుంబాలు అభివృద్ధిలో పథంలో ముందగుడు వెయ్యటానికి ఆ పథకాలను ప్రతీ కుటుంబం తెలియజేయడం జరిగింది,తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం ఏడాదికి నాలుగు గ్యాస్ సిలిండర్లు ఉచితం, అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయల ఆర్థిక సాయం, యువగళం నిధి నెలకు 3000 రూపాయలు ఆర్థిక సాయం, బీసీలకు రక్షణ చట్టం, ఇంటింటికి కుళాయి కనెక్షన్లు, ఐదేళ్లలో పేదల ఆదాయం రెట్టింపు పేదలను సంపన్నులు చేయటమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం ,చంద్ర బాబు నాయుడు గారితోనే మన రాష్ట్రంలో అధివృధి, సంక్షేమం రెండూ అమలు అవుతాయి, కావున మనం అందరం కలిసి, రాబోయే 150 రోజులు పార్టీ కోసం కష్టపడి చంద్ర బాబు నాయుడు గారిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం వుంది అని ప్రజలకు వివరించారు కార్యక్రమంలో సానప రెడ్డి రఘునాథ్ రెడ్డి, ముండ్ల లక్ష్మిరెడ్డి, ఎల్లాల నాగరాజు, ఐ టీడీపీ ఛాంపియన్ యామల మణికంఠ, బుక్కన తిలక్, సోమ సంజీవయ్య తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బాబుతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ



**కడప, జనవరి7(శ్రీచక్ర) :**

చంద్రబాబు షూరిటీ రాష్ట్ర బంగారు భవిష్యత్తుకు గ్యారెంటీ అని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని 15వ డివిజన్, ఎస్టేట్, నిరంజన్ నగర్‌లో కడప నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రెడ్డప్ప మాధవి ఆధ్వర్యంలో టిడిపి, జనసేన కలిసి ఆదివారం బాబు షూరిటీ రాష్ట్ర భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ జగన్ రెడ్డి పాలనలో అధోగతి పాలైన రాష్ట్రం బాగుపడాలంటే, చంద్రబాబుకు పట్టం కట్టాలని అన్నారు. ఒక్కసారి అవకాశం అంటే, అధికారం ఇచ్చిన నేరానికి ప్రజలకు వైసీపీ ప్రభుత్వం చుక్కలు చూపిస్తుందన్నారు. విద్యుత్ చార్జీలు, ఇంటి పన్నులు, నీటి పన్నులు, పెట్రోల్ పంపు ఇలా రకరకాలుగా ప్రజలపై పెనుబారం మోపిందని ఆయన మండిపడ్డారు. సంక్రాంతి దగ్గరలో ఉందని, కానుకలు ఇచ్చే పరిస్థితుల్లో ఈ ప్రభుత్వం లేదన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ముస్లింలు రంజాన్ పండుగను ఇబ్బందులు లేకుండా సంతోషంగా జరుపుకోవాలని తోఫా ఇచ్చారని, క్రిస్మస్, సంక్రాంతి కానుకలు ఇచ్చారు కదా అని స్థానికులను ఆయన ప్రశ్నించారు. దోచుకోవడం తప్ప ఈ ప్రభుత్వానికి ప్రజా సంక్షేమం పట్టదని చెప్పారు. జనసేన ఉమ్మడి జిల్లా సమన్వయకర్త సుంకర శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర సంక్షేమం కోసం టిడిపి, జనసేన కలిశాయన్నారు. రాష్ట్ర భవిష్యత్తు లక్ష్య మన్నారు. కడప నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రెడ్డప్ప గారి మాధవి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగాలు రాక నిరుద్యోగులు నిరుత్సాహంలో ఉన్నారన్నారు. ఏడాదికి జాబ్ క్యాలెండర్ విడుదల చేసి లక్ష పైబడి ఉద్యోగాలు ఇస్తామన్న జగన్, అసలు జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదన్నారు. ఒక్క పరిశ్రమ కూడా నెలకొల్ప లేదని, ఉన్న పరిశ్రమలను రాష్ట్రం దాటించిన ఘనత ఈ ప్రభుత్వానికే చెల్లిందన్నారు. ఉక్కు పరిశ్రమకు రెండుసార్లు శంకుస్థాపనలు చేసిన ముఖ్యమంత్రి జగన్ ఒక్క ఇటుక పేర్చలేదని, నిరుద్యోగులను మభ్యపెట్టడానికి ఆయన ఉక్కు పరిశ్రమకు శంకుస్థాపన చేశారని మండిపడ్డారు. బాబు వస్తే జాబు గ్యారెంటీ అని భరోసా ఇచ్చారు. అనంతరం టిడిపి మేనిఫెస్టో పథకాల కరపత్రాలను పంపిణీ చేసి, పథకాల లబ్ధిని విడమరచి స్థానికులకు చెప్పారు. పలుచోట్ల మహిళలు శ్రీనివాసరెడ్డి, మాధవిలకు మంగళ హారతులు పట్టి, వారి వెంట నడిచారు. అనంతరం టిడిపిలోకి చేరుతున్న 50 కుటుంబాలకు చెందిన యువత, మహిళలకు పార్టీ కండువాలు కప్పి, సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు శివకొండ రెడ్డి, అమీర్, కాశీం, బిడ్డ శ్రీధర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సఫాయి కర్మచారి కమిషన్ సభ్యులు కడపకు రాక

**కడప, జనవరి7(శ్రీచక్ర) :**

కేంద్ర సఫాయి కర్మచారి కమిషన్ సభ్యులు డాక్టర్ పి.పి.వవ ఈనెల 10 మరియు 11 తేదీ లలో వైయస్సార్ జిల్లా కడప నందు పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ వి విజయరామరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర సఫాయి కర్మచారి కమిషన్ సభ్యులు డాక్టర్ పి.పి.వవ 10వ తేదిబుధవారం సాయంత్రం కర్నూలు లో బయలు దేరి రాత్రి 8.00 గంటలకు కడపకు చేరుకొని రాత్రి బస చేస్తారు. 11వ తేదీ గురువారం ఉదయం 11.30 గంటలకు మున్సిపల్ కమిషనర్ తో కలసి సంబంధిత అధికారులతో, సఫాయి కర్మచారులతో సమావేశం నిర్వహిస్తారు. తిరిగి మధ్యాహ్నం 3.00 గంటలకు కలెక్టర్ కార్యాలయం లోని స్పందన హాలులో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ లతో కలసి సంబంధిత జిల్లా అధికారులు, సఫాయి కర్మచారులతో సమావేశం నిర్వహిస్తారు. అనంతరం సాయంత్రం 6.00 గంటలకు తిరుపతి కి బయలుదేరి వెళ్తారని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# ముగ్గురుకు మూడు కాంప్లెక్స్ గుండె ఆపరేషన్లు విజయవంతం

**కర్నూలు, జనవరి 7 (శ్రీచక్ర) :**

కర్నూలు సర్వజన వైద్యశాల గుండె ఊపిరితిత్తుల శస్త్ర చికిత్స భాగంలో గత మూడు రోజులలో ముగ్గురికి మూడు కాంప్లెక్స్ ఆపరేషన్లు గుండె, ఊపిరితిత్తుల శస్త్రచికిత్స నిపుణులు డా. చింతా ప్రభాకర్ రెడ్డి వైద్యుల బృందం విజయవంతం గా నిర్వహించారు. కొంచెం కష్టంగా ఉన్నప్పటికీ మూడు ఆపరేషన్ లు సక్సెస్ గా కావడం జరిగింది.. చాలా ఖరీదైన ఈ ఆపరేషన్లు మూడు వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీలో ఉచితంగా చేశాం. ఓర్వకల్లు మండలం నన్నూరు కర్నూలు జిల్లాకు చెందిన 64 సంవత్సరాల భాగ్యమ్మకు గుండెలో మూడు రక్తనాళాలు బ్లాక్ అయిపోయాయి ఎజెక్షన్ ఫ్రాక్షన్ బాగా తగ్గిపోయి హార్ట్ దయలేట్ అయిపోయింది.. వయసురీత్యా గుండె పరిస్థితి రీత్యా ఆపరేషన్ చేయడం చాలా కష్టం.. కానీ ఆమెకు అధునాతనమైన బీటింగ్ హార్ట్ సర్జరీ విధానంలో ఆపరేషన్ చేయడం వల్ల ఆమె ఆపరేషన్ సక్సెస్ఫుల్గా చేయగలిగాము. ఆమెకు కాలిలో నరాలు కూడా సరిగా లేవు.. చెస్ట్ లో నుంచే నరాలు తీసి వేయడం జరిగింది.. ఆపరేటివ్ సమయంలో కొంచెం శ్రమ అనిపించినా గానీ బాగా సక్సెస్ గా కోలుకుంది. ఇక మల్లేపల్లి గ్రామం వెల్దుర్తి మండలం కర్నూలు జిల్లాకు చెందిన 47 ఏళ్ల పెద్దిరాజు ది మరో సమస్య.. హార్ట్ ఫెయిల్యూర్ తో ఆసుపత్రికి వచ్చాడు.. అతనికి మైట్రల్ కవాటం చెడిపోయింది అని చెప్పడంతో, మరల ఆపరేషన్ చేయాలి అనడంతో చాలా భయపడ్డాడు.. కొంచెం ధైర్యం చెప్పిన తర్వాత కన్విన్స్ అయ్యి ఆపరేషన్కు సిద్ధమయ్యాడు. 35 ఏళ్ల దాటిన వారికి యాంజియోగ్రామ్ కంపల్సరిగా చేయాలి.. ఇతనికి కూడా ఆంజియోగ్రాము చేయగా గుండె రక్తనాళాల్లో రెండు బ్లాకులు ఉన్నట్లు తెలిసింది.. ఇప్పుడు అతనికి డబల్ ఆపరేషన్ చేయాలి అనగా మెట్రల్ కవాటాన్ని మార్చాలి మరియు అదే సిట్టింగ్ లోనే బైపాస్ ఆపరేషన్ చేయాలి.. చాలా భయపడి పోయి నాకొద్దు ఆపరేషన్ అని మొండిగా ఉన్నాడు.. కానీ అతనికి ధైర్యం చెప్పి ఆపరేషన్ చేసాము.. ఇతనికి మెట్రల్ కవాటం ప్లాస్టిక్ కవాటం మార్చడమే కాకుండా అతనికి కాలి నుంచి సిరలను తీసి రక్తనాళాలకు బైపాస్ చేయడం కూడా ఒకే సిట్టింగ్ లో చేసాము.. ఇది కొంత సమయం తీసుకునే ఆపరేషన్.. పలమనరి హైపర్ టెన్షన్ అనే కాంప్లికేషన్ ఉన్నందువల్ల రికవరీ కొంచెం కష్టమైంది.. కానీ బాగా రికవరీ అయ్యాడు. తరువాత ఎమ్మిగనూరుకు చెందిన సరోజ అనే 30 ఏళ్ల మహిళా టీబీతో బాధపడుతూ ఊపిరితిత్తులలో ఫంగల్ బాల్ చేరి రక్తం పడుతూ ఉండేది.. ఆ కారణంగా దగ్గితే రక్తం పడుతుంది అంటే చాలామంది భయపడిపోతారు.. ఇది ఒక్కొక్కసారి ఎక్కువగా పడిందంటే ప్రాణాపాయం కూడా జరుగుతుంది. దీనిని ఆపడం చాలా కష్టం.. దీనికి ఆపరేషన్ చేసి ఆ ఊపిరితిత్తిని తొలగించడమే మార్గం.. కొంచెం అయిష్టంగానే ఈ ఆపరేషన్కు ఆమె కుటుంబ సభ్యులు ఒప్పుకున్నారు.. ఈ ఆపరేషన్ కూడా ఆమెకు సక్సెస్ఫుల్గా చేయగలిగాము.. దీనివలన ఆమె తొందరగా కోలుకుంది.. మందులు వాడితే ఆమెకు ఎటువంటి ప్రాణాపాయం ఉండదు. ఇంత పెద్ద ఖరీదైన ఆపరేషన్లు ఇంతకుముందు మేము చదువుకున్నప్పుడు చేయడం అనేది అందరికీ కుదరదు.. అలా చేయాలంటే వాళ్ళ దగ్గర డబ్బులు ఉండేవి కాదు.. కానీ ఇప్పుడు వైయస్సార్ ఆరోగ్యశ్రీ ఉంది కావున ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయగలుగుతున్నాము. వాళ్ల ముగ్గురు చక్కగా కోలుకొని ఆరోగ్యంగా కలకాలం ప్రశాంతంగా బ్రతుకుతారని ఆశిద్దాం.




# గుండె సమస్యలపై అలసత్వం చేయవద్దు

- డా. పి.చంద్రశేఖర్, కార్డియాలజిస్ట్




**కర్నూలు, జనవరి 7(శ్రీచక్ర) :**

ఏ వయసు వారైనా గుండె సమస్యలపై అలసత్వం వహించరాదని కర్నూలు హార్ట్ ఫౌండేషన్ సెక్రెటరీ మరియు కార్డియాలజిస్ట్ డా. పి.చంద్రశేఖర్, పేర్కొన్నారు. ఆదివారం కర్నూలు హార్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ లకు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సమాచార శాఖ డిప్యూటీ డైరెక్టర్ కె జయమ్మ తో కలసి కార్డియాలజిస్ట్, కర్నూలు హార్ట్ ఫౌండేషన్ సెక్రెటరీ డా.చంద్ర శేఖర్ ప్రారంభించారు. కార్డియాలజిస్ట్ డా.పి.చంద్రశేఖర్ మాట్లాడుతూ సమాజంలో ఏ వయసు వారైనా గుండె సమస్యలపై అలసత్వం వహించరాదని అన్నారు. ముఖ్యంగా జర్నలిస్టు వృత్తిలో ఉన్నవారు అధిక ఒత్తిళ్లకు గురి అవుతుంటారని కావున జర్నలిస్టుల కొరకు ప్రతి నెలలో మొదటి ఆదివారం హెల్త్ క్యాంపులు నిర్వహించడం లో భాగంగా జర్నలిస్టుల కోసం ఈ వారం నిర్వహించామని తెలిపారు. ఇలాంటి క్యాంపులను జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈరోజు నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరంలో దాదాపు 150 మందికి గుండె పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ క్యాంపులో బిపి, షుగర్, ఈసీజీ, 2డి ఈసీహెచ్వో పరీక్షలను ఉచితంగా చేయడం తో పాటు కార్డియాలజిస్టుల చేత కన్సల్టేషన్ ఉచితంగా అందించారు. డాక్టర్ భవాని ప్రసాద్, డాక్టర్ శంకర్ శర్మ ,డాక్టర్ మహేష్ లు మాట్లాడుతూ తక్కువ వయసు గలవారు కూడా గుండె సంబంధిత సమస్యల వల్ల ప్రాణాలు కోల్పోతున్నారన్నారు.. సమయానికి ఆహారం తీసుకోకపోవడం, మితిమీరిన ఆల్కహాల్, జంక్ ఫుడ్స్, కొవ్వు పదార్థాలు అధికంగా తీసుకోవడం, సరైన నిద్రసమయాలను కూడా పాటించకపోవడం వల్ల గుండె చుట్టూ కొవ్వు పేరుకుపోతుందని, దీని వల్ల హార్ట్ఎటాక్, ప్రధాన రక్తనాళ సమస్యలు వస్తున్నాయన్నారు. అలాగే ఈ మధ్యకాలంలో అధికంగా జిమ్ చేయడం వల్ల కూడా ప్రాణాలు కోల్పోతున్నారని, అధికంగా ఏది చేసినా... ఇబ్బందే అని, కాబట్టి ప్రతి ఒక్కరూ వైద్యులు పర్యవేక్షణలో నడుచుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మీసాల రామస్వామి, ప్రసాద్ ,రమేష్, చెన్నయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# దోబీ ఘాట్ ప్రారంభించిన వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి

**ప్రొద్దుటూరు, జనవరి 7 (శ్రీచక్ర) :**



మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డ్లో గల రజక సోదరులకు ఆర్టీపిపి కి పోయే దారిలో పెన్నా నది ఒడ్డున 20 లక్షల రూపాయలతో నిర్మించిన దోబీ ఘాట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రొద్దుటూరు మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ భారతి, హౌసింగ్ సొసైటీ బ్యాంకు చైర్మన్ భాస్కర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి యువ నాయకుడు గుర్నాథ్ రెడ్డి, సచివాలయ కన్వీనర్ శేఖర్, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# మరోసారి దాతృత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్యే రాచమల్లు

- ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు 10 సెంట్ల స్థలం విరాళం

**ప్రొద్దుటూరు, జనవరి 7 (శ్రీచక్ర) :**





పొద్దుటూరు పట్టణ ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయమునకై పది సెంట్లు స్థలాన్ని విరాళంగా ఇస్తూ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆదివారం సంబంధించిన అగ్రిమెంట్ పత్రాలను వారికి అందించి మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు తమ కార్యాలయం నిర్మించుకోవడం కోసం స్తలం ఇప్పించాలని కోరారు అన్నారు. వారి కోరిక మేరకు చెన్నమరాజు పల్లె రోడ్డు లోని ఆంజనేయస్వామి విగ్రహం దగ్గర సుమారు సుమారు 40 లక్షలు విలువచేసే పది సెంట్లు స్థలాన్ని అందించామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు ఆప్కాబ్ చైర్ పర్సన్ మల్లెల ఝాన్సీ మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్ మరియు కౌన్సిలర్లు వైసిపి నాయకులు ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# గోపవరంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాచమల్లు భూమి పూజ

**ప్రొద్దుటూరు, జనవరి 7 (శ్రీచక్ర) :**



ప్రొద్దుటూరు మండలం గోపవరం పంచాయతీ పరిధి లోని పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆదివారం భూమి పూజ చేశారు. ముందుగా యానాది కాలనీలోని క్రైస్తవుల స్మశాన వాటికకు వెళ్లే రహదారికి కల్వర్టు నిర్మాణానికి భూమి పూజ చేశారు అనంతరం నాలుగవ వార్డు విద్యాధరి స్కూల్ దగ్గర ద్వారకా నగర్ రోడ్డు, పైపులైన్ నిర్మాణానికి భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా క్రైస్తవులు స్మశాన వాటికకు వెళ్లేందుకు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో గత పాలకులు సమస్యలు పరిష్కారం చేయకపోవడం బాధాకరం అన్నారు మాజీ ఎమ్మెల్యే వరదరాజు రెడ్డి 25 సంవత్సరాల సుదీర్ఘ పాలనలో కూడా ఈ సమస్యకు పరిష్కారం చూపకపోవడం సమస్యల పట్ల ఆయన చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. కేవలం రాజకీయ ప్రత్యర్థులను మట్టు పెట్టడంలోని ఆయన మక్కువ చూపుతారని ఎద్దేవా చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా సేవతోనే ప్రజాభిమానం పొందుతామన్నారు. క్రైస్తవుల విజ్ఞప్తి మేరకు 20 లక్షల రూపాయలతో కల్వర్టు నిర్మాణానికి భూమి పూజ చేశామన్నారు. నాలుగవ వార్డు ద్వారకా నగర్ రోడ్డు పైప్లైన్ నిర్మాణానికి విద్యుత్ స్తంభాలు12 లక్షలతో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజలకు మౌలిక వస్తువులు ఏర్పాటు చేయడంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముందుంటుందన్నారు ప్రతిపక్ష టీడీపీ కేవలం పరికరాన్ని విమర్శలు తప్ప అభివృద్ధి చేసింది ఏమీ లేదని ఎమ్మెల్యే రాచమల్లు విమర్శించారు. ఈ కార్యక్రమంలో గోపవరం సర్పంచ్ గద్దె మోష స్థానిక వైసిపి నాయకులు దేవి శ్రీ ప్రసాద్ రెడ్డి కొండయ్య మేరీ తదితరులు పాల్గొన్నారు.

# డా.ఆర్.అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ, స్మృతి వనం కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

- పాణ్యం ఎమ్మెల్యే, వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి

**నంద్యాల, జనవరి 7(శ్రీచక్ర) :**



రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి మన భారత రాజ్యాంగ నిర్మాత పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి "డా.బీ.ఆర్ అంబేద్కర్" ఆశయాల సాధనలో భాగంగా విజయ వాడలో ఈ నెల 19వ తేదీ 400 వందల కోట్ల రూపాయలతో అంబేద్కర్ విగ్రహం, స్మృతి వనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బృహత్తర ప్రారంభోత్సవ కార్యక్రమంలో పార్టీ నేతలు, అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పాణ్యం ఎమ్మెల్యే, వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం ఈ మేరకు నంద్యాల వైఎస్సార్ సీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో బనగాన పల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, రాష్ట్ర మార్క్ ఫెడ్ చైర్మన్ పీ.పీ నాగిరెడ్డి, మైనార్టీ నాయకుడు బాబులాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ, స్మృతి వనం ప్రారంభోత్సవ కార్యక్రమం పెద్దయెత్తున విజవంతం చేయాలని పార్టీ నేతలను, కార్యకర్తలను, అభిమానులను, ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ లను కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తున్నారని, ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనార్టీల సంక్షేమానికి, అభివృద్ధికి అనేక సంస్కరణలు అమలు చేస్తున్న నాయకుడన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 19వ తేది విజయవాడలో డా. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణను పురస్కరించుకొని 404 కోట్ల రూపాయల తో అంబేద్కర్ విగ్రహం మరియు స్మృతి వనం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ఈనెల 7వ తేదీ నుండి 12వ తేది నుండి నియోజక వర్గం స్థాయి నుండి సచివాలయం పరిధిలో సమావేశాలు నిర్వహించి ఆ ప్రాంతంలోని డా. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించాలని, అక్కడ విగ్రహం లేని పక్షంలో చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించాలని కోరారు. పెద్ద ఎత్తున ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ చైర్మన్ పి పి నాగిరెడ్డి, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు యువస్ బాషా,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటరమణ, ఆళ్లగడ్డ అబ్జర్వర్ నరసింహారెడ్డి ,బిసి స్టేట్ జనరల్ సెక్రెటరీ శివశంకర్, మైనార్టీ నాయకులు బాబుల్లా, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కొండ నడిపి సుంకన్న ,జిల్లా మాజీ జెడ్పిటిసి సూర్యనారాయణ రెడ్డి ,వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

# కరెంట్ ఆఫీస్ ముందు బ్రాందీతో మనుషులకు కరెంటు

**కడపసిటీ, జనవరి 7 (శ్రీచక్ర) :**



కడప పట్టణము నడిబొడ్డున కరెంట్ ఆఫీస్ ముందు బ్రాందీ షాపు నుండి కొన్న అటువంటి లిక్కర్ను షాపు పక్కనే ఫుట్పాత్ మీద ఉన్నటువంటి చిన్న చిన్న బంకుల నుండి గ్లాసులు వాటర్ ప్యాకెట్లు తీసుకుని కరెంట్ ఆఫీస్ గేట్ ముందు రోడ్డు పక్కల మట, రోడ్డు మయంగా మందుబాబులు. లిక్కర్ కొన్నటువంటి అమౌంట్ కే రెస్టారెంట్లో అనుభవించేటటువంటి సింగల్ పైసా గవర్నమెంట్ కట్టకుండా గవర్నమెంట్ రోడ్డును గవర్నమెంట్ కరెంట్ ఆఫీస్ ముందు గేటును ఉపయోగించుకుంటున్నారు. అక్కడికి కోత వేటు దూరంలో ఉర్దూ హై స్కూల్, గవర్నమెంట్ మున్సిపల్ హై స్కూల్, ప్రైవేటు టాక్సీ స్టాండ్ ఉన్నాయి. అయినా ప్రభుత్వ అధికారులు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అన్నమయ్య సర్కిల్ నుంచి అప్సర సర్కిల్ వరకు వెళ్ళేటటువంటి రహదారిలో అనేకమార్లు తిరుగుతూ ఉంటారు. ఈ స్కూల్స్ కి వెళ్లే పిల్లల తల్లిదండ్రులు, నిత్యము రద్దీగా ఉండే ఆ దారి బాట సార్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కడప నగరంలో ఉన్నటువంటి ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారు యొక్క సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# ఎస్మా కాపీలు దహనం చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు



**ప్రొద్దుటూరు, జనవరి 7(శ్రీచక్ర) :**

స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద 27వ రోజు ఆదివారం అంగన్వాడీలు ఎస్మా కాపీలు దగ్ధం చేసి నిరసన తెలియజేశారు. అనంతరం అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీదేవి మాట్లాడుతూ అంగన్వాడీలు 27 రోజుల నుంచి సమ్మె చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం సరైనటువంటి పద్ధతి కాదని ప్రజాపాలన కొనసాగిస్తా ఉందా లేక నిరంకుశ పాలన అవలంబిస్తున్నదని స్పష్టంగా కనబడుతుంది బాలింతలు గర్భవతులు చిన్నపిల్లలు అంగన్వాడీల సమ్మెతో ఎంతో ఇబ్బందులకు గురి అవుతున్నారు వారు అడుగుతున్న న్యాయమైన 26 వేల వేతనాలు పీఎఫ్ ఈఎస్ఐ రిటర్మెంట్ మినిస్టర్ 5 లక్షలు ఫేస్ యాప్ రద్దు చేయాలని వారు తదితర డిమాండ్లకై శాంతియుతంగా సమ్మెను ప్రభుత్వము వారితో చర్చించి విరమింప చేయాల్సింది పోయి పంతానికి పోతున్నది ఇదే పరిస్థితి కొనసాగితే మార్చిలో నిన్ను కూడా ఇంటికి సాగనంతామని హెచ్చరించారు కావున వెంటనే మాకు సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో వెనుకడుగు వేసే సమస్య లేదని నేటి నుంచి రిలే దీక్షలు కూడా ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఈ నిరసనలో సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ సిఐటియు కార్యదర్శి విజయ్ కుమార్ ఏఐటిసి నాయకులు విజయ మంజుల అంగన్వాడి యూనియన్ కార్యదర్శి సుబ్బలక్ష్మి రాజీ సువార్తమ్మ నాగలక్ష్మి పద్మ కృష్ణవేణి లక్ష్మీదేవి నిర్మల శివమ్మ గురుదేవి మరియు అర్బన్ సెంటర్ల అంగన్వాడీలు పాల్గొన్నారు.

# మీట్ ముగింపు కార్యక్రమం

- క్రీడల్లో కనపరచిన స్ఫూర్తిని మున్ముందు విధుల్లో కొనసాగించండి
- క్రీడల్లో గెలిచిన విజేతలకు మెడల్స్, మెమెంటోలు అందజేసి అభినందించిన... జిల్లా ఎస్పీ కృష్ణకాంత్

**కర్నూలు, జనవరి 7(శ్రీచక్ర) :**

రెండు రోజుల పాటు జరిగిన జిల్లా స్పోర్ట్స్ & గేమ్స్ మీట్ ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని కవాతు మైదానంలో ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీ జి. కృష్ణకాంత్ ఐపియస్ గారు హాజరయ్యారు. మార్చ్ ఫాస్ట్ చేసిన పోలీసు క్రీడాకారుల నుండి జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ గౌరవందనం స్వీకరించారు. 100 మీటర్ల ఫైనల్ పరుగును జిల్లా ఎస్పీ ప్రారంభించారు. ఈ సంధర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడారు. రాబోయే ఎన్నికల విధులలో కూడా అందరూ బాగా కృషి చేసి టీం వర్క్ గా పని చేయాలన్నారు. క్రీడల్లో కనపరచిన స్ఫూర్తిని మున్ముందు విధుల్లో కూడా కొనసాగించాలన్నారు. ఒత్తిడిని దూరం చేయాలంటే క్రీడలతోనే సాధ్యమన్నారు. వ్యాయమానికి రోజూ కొంత సమయం కేటాయించి ఆరోగ్యం కాపాడుకోవాలన్నారు. పోలీసు ఉద్యోగంలో ఉన్న పని ఒత్తిడి వలన ఉల్లాసం కొరకు క్రీడలు నిర్వహించి క్రీడా స్ఫూర్తిని చాటరన్నారు. క్రీడా స్ఫూర్తిని ప్రతి సంవత్సరం జరుపుకోవడం అనవాయితి అన్నారు. ఈ పోలీసు స్పోర్ట్స్ మీట్స్ లో 4 సబ్ డివిజన్లు, ఆర్మడ్ రిజర్వుడు పోలీసు అధికారులు, మొత్తం 105 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. 1500 మీటర్స్, 800 మీటర్స్, 400 మీటర్స్, 200 మీటర్స్, 100 మీటర్స్, లాంగ్ జంప్, షాట్ పుట్, షటిల్ బ్యాడ్మింటన్, కబడ్డీ, వాలీ బాల్, ఫుట్ బాల్, బాస్కెట్ బాల్




, జావెలిన్ త్రో, గేమ్స్ & ఈవెంట్స్ లలో గెలుపొందిన వారికి జిల్లా ఎస్పీ బహుతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ జి. నాగబాబు, డిఎస్పీలు విజయ శేఖర్, నాగభూషణం, సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులు, ట్రైనీ డిఎస్పీ భావన, ఎఆర్ డిఎస్పీ ఇలియాజ్ భాషా, కర్నూలు టు టౌన్ సిఐ ఇంథియాజ్ భాషా, ఆర్ ఐలు రమణ, పోతల రాజు, శివారెడ్డి, రవి కుమార్, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు , పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి 36 గంటల ధర్నా జయప్రదం చేయండి : యుటిఎఫ్




**కడప సిటీ, జనవరి 7 (శ్రీచక్ర) :**

ఉద్యోగ, ఉపాధ్యాయులు దాచుకున్న పిఎఫ్ ఏపీ జి ఎల్ ఐ పొదుపు సొమ్మును ప్రభుత్వం తన అవసరాల కోసం వాడుకుని మా అవసరాలు తీర్చడంలో విఫలమైందని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి రాజా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు ఆరోపించారు. ఆదివారం సాయంత్రం కడప యుటిఎఫ్ భవన్ నందు జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆర్థికబకాయిల చెల్లింపులో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నిరసిస్తూ తాలూకా స్థాయిలో ఆరు గంటల ధర్నా, జిల్లా స్థాయిలో 12 గంటల ధర్నా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని వారు తెలిపారు. ఆయన ప్రభుత్వంలో ఎటువంటి స్పందన లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్సి డి ఎ బకాయిలు 7,382 కోట్లు కొత్త డిఏ బకాయిలు 4884 కోట్లు పిఎఫ్ లోన్లు పార్ట్ ఫైనల్ పేమెంట్లు 1000 కోట్లు ఎపిజిఎల్ఐ లోన్లు ఫైనల్ పేమెంట్లు 330 కోట్లు సరెండర్ లీవ్ లు 4500 కోట్లు మొత్తంగా సుమారు 18096 వేల కోట్ల రూపాయల బకాయిలు పెండింగ్ లో ఉంచిందని తెలిపారు.బకాయిల కోసం ఎప్పుడు ప్రాతినిధ్యం చేసినా తరువాత నెలలో ఇస్తామని చెప్పడం తప్ప ఆచరణలో ఏ విధమైన పురోగతి లేదని తెలిపారు.ఆర్థిక బకాయిల చెల్లింపులో ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడి వెంటనే బకాయిలు చెల్లించాలని లేనిపక్షంలో విజయవాడలో జనవరి 9,10 తేదీలలో 36 గం. ల ధర్నా చేపట్టనున్నామని తెలిపారు. విజయవాడలో జరిగే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏజాస్ అహ్మద్, ఆడి కమిటీ కన్వీనర్ ప్రభాకర్ నాయకులు పోతురాజు చంద్రశేఖర్, గోపీనాథ్ అబ్దుల్ గని, బత్తుల చంద్రశేఖర్ కేదార్నాథ్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో కార్మికులకు కట్టు బట్టలు కూడా పోయే



**కడప సిటీ, జనవరి 7(శ్రీచక్ర) :**

మున్సిపాల్ కార్మికుల న్యాయ మైన సమస్యలను పరిష్కరించకుండా చర్చల పేరుతో విచ్ఛిన్నం చేస్తున్న ప్రభుత్వానికి గుణపాఠం తప్పుదం టూ కడప పట్టణంలో (ఏఐటియుసి, సిఐటియు, ఐఎఫ్టియు) ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల సమ్మె 13వ రోజు సందర్భంగా కార్మికులు వినూత్నంగా నడుముకి ఆకు కొమ్మలు కట్టుకుని నిరసన ఏఐటియుసి, సిఐటియు, లి ఐఎఫ్టియు లి కార్మికులు.

## అంగన్వాడి కార్యకర్తలపై ఏస్మా ఉపయోగించడం దారుణం- మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి



**ప్రొద్దుటూరు, జనవరి 7(శ్రీచక్ర) :**

అంగన్వాడీ, కార్యకర్తలపై ఇస్మా ఉపయోగించడం దారుణమని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రం లో అంగన్వాడీ కార్యకర్తలు నెల రోజుల పాటుగా ధర్నా చేస్తుంటే ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. వారి సమస్యలు పరిష్కరించకుండా, వారి మీద ఎస్మా ప్రయోగించి, వారిని ఇబ్బంది పెట్టడం బాధాకరమన్నారు. జగన్ పాదయాత్రలో ప్రజలకు ఎన్నో మాటలు చెప్పి ఓట్లు వేయించుకున్నారని, అప్పుడు ఇచిన హామీలు ఇప్పుడు ఏమి పట్టించుకోక పోవడం బాధాకరమన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు కూడా జీతాలు పెంచుటము అని చెప్పి, వారి మీద ఎస్మా ఉపయోగించడాన్ని పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే జీతాలు పెంచుతామని వివరించారు. జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు చెప్పిన మాటలు మాత్రమే నెరవేర్చమని అడుగుతున్నారే కానీ మరొకటి కాదన్నారు. మున్సిపాలిటీ వాళ్ళు చేసే పని చాలా గొప్పదని, వారికి ఎంత జీతం ఇచిన తక్కువే అని, అటువంటి వారిని ప్రభుత్వం గుర్తించాలి అని కోరారు. అంగన్వాడీ కార్యకర్తలకు, మున్సిపల్ కార్యకర్తలకు న్యాయం చేయాలి కోరారు.

## ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చాను



- ఆదివారం భారీగా టిడిపిలోకి చేరికలు
- ఎమ్మెల్యేగా గెలిపించి పనితీరు చూడాలన్న టి.జి భరత్

**కర్నూలు, జనవరి 7(శ్రీచక్ర) :**

ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. ఆదివారం నగరంలోని మౌర్య ఇన్‌లో 52వ వార్డు ఎల్.బి.ఎస్ నగర్ వాసులు లక్ష్మీనారాయణ, ఆదినారాయణ బృందం తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం టిడిపి నగర అధ్యక్షుడు నాగరాజు యాదవ్, తెలుగుయువత పార్లమెంటు అధ్యక్షుడు అబ్బాస్ ఆధ్వర్యంలో విద్యార్థి సంఘం నాయకుడు ఎద్దుపెంట అంజి వైసీపీని వీడి తన అనుచరులతో తెలుగుదేశం పార్టీలో చేరారు. అనంతరం రోజా, ఇందిరాగాంధీ నగర్‌లకు చెందిన పలువురు యువకులు సురేష్, మధు, వంశీతో పాటు పలువురు మహిళలు.. టిడిపి నేత మన్సూర్ ఆలీఖాన్ ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. టి.జి భరత్ వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఇక కర్నూల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసుకోవడంతో పాటు ఈ ప్రాంతాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళతానని హామీ ఇచ్చారు. తాను ఇతరుల మాదిరిగా మాటలు చెప్పకుండా అన్ని వర్గాల ప్రజలకు మేలు చేస్తానన్నారు. ఇతర పార్టీల నాయకులు రాజకీయాల్లోకి వేరే ఆలోచనలతో వచ్చారని.. తాను మాత్రం ప్రజలకు సేవ చేయాలన్న ఆలోచనతోనే వస్తున్నట్లు స్పష్టం చేశారు. తన తండ్రి టి.జి వెంకటేష్ అధికారంలో ఉన్నప్పుడు కర్నూలును ఎంతో అభివృద్ధి చేశారని.. తనను గెలిపిస్తే మారుతున్న కాలానికి అనుగుణంగా ఇంకా అభివృద్ధి చేస్తానని వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే కర్నూలుకు హైకోర్టు బెంచ్ తీసుకొస్తామన్నారు. కర్నూలుకు పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారిలో 52వ వార్డుకు చెందిన లక్ష్మన్న, జగదీష్, వెంకటేశ్వర్లు, గోపి, చిన్న, శీను, డేవిడ్ పాల్, తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సౌభాగ్యమ్మ, రఫిక్, సద్దాం, జరీనా, రజియా, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నారాయణ స్వామి దేవస్థానంలో విశేష పూజలు

**సిఎస్ పురం, జనవరి 7 (శ్రీచక్ర) :**



ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో ఆదివారం విశేష పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి పంచామృతం అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం స్వామి వారిని దేవతామూర్తులను పట్టు వస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి దేవస్థానం ప్రధాన అర్చకులు యం,సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో అర్చక బృందం నిర్వహించారు.అనంతరం గోమాతను పూజించి గోపూజ కార్యక్రమం నిర్వహించి అనంతరం దేవస్థానం వారి ఆధ్వర్యంలో భక్తులతో కలిసి స్వామివారికి మహా నైవేద్యం సమర్పించి పూజలు చేసి కర్పూర హారతులు ఇచ్చారు. అనంతరం దేవస్థానం వారి ఆధ్వర్యంలో భక్తులకు భోజన వసతి కల్పించారు. ఈ పూజా కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి రమణారెడ్డి ,ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు,ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే టికెట్లను స్థానికులకే ఇస్తాం



- డీసీసీ అధ్యక్షుడు బాబురావు

**పెద్దకడబూరు, జనవరి 7 (శ్రీచక్ర) :**

కర్నూలు జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో రాబోయే సాధారణ ఎన్నికల్లో స్థానికులకే ఎమ్మెల్యే టికెట్లు ఇస్తామని కాంగ్రెసు పార్టీ జిల్లా అధ్యక్షుడు బాబురావు స్పష్టం చేశారు. ఆదివారం ఆదోనిలోని సనా ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీలో కాంగ్రెస్ పార్టీ బలపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మంచి ప్రభావం చూపుతుందని, రాష్ట్రంలో ఆయా రాజకీయ పార్టీల నాయకులు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా పోటీ చేయడానికి అభ్యర్థులు ముందుకొస్తున్నారని, ఆయా నియోజకవర్గాల్లో స్థానికులకే ఎమ్మెల్యే టికెట్లు ఇస్తామని, వలసవాదులకు టికెట్లు ఇచ్చే ప్రసక్తే లేదని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు.

**నెహ్రూ కుటుంబాన్ని విమర్శించే అర్హత సజ్జలకు లేదు..**

స్వాతంత్ర్య సమరంలో పాలుపంచుకొన్న నెహ్రూ కుటుంబాన్ని విమర్శించే అర్హత వైసీపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డికి లేదని డీసీసీ అధ్యక్షుడు బాబురావు హెచ్చరించారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణ ఘటనను కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీకి అట్టగడుతూ సజ్జల మాట్టాడడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య కేసులో నిందితులకు ఉరిశిక్ష పండినప్పుడు క్షమాభిక్ష పెట్టిన ఘనత నెహ్రూ కుటుంబానిదని గుర్తు చేశారు. నెహ్రూ కుటుంబంపై దురుసుగా మాట్లాడితే సరికాదని సజ్జలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కురువ గుడిసె నరశింహులు, ఐఎన్ టీయుసీ జిల్లా కార్యదర్శి బొగ్గుల పరమేష్, ఐఎన్ టీయుసీ జిల్లా ఉపాధ్యక్షులు బొగ్గుల జోసఫ్, కాంగ్రెస్ పార్టీ నేతలు లోకేష్, పెద్దకడబూరు మండల అధ్యక్షులు ఆనందరాజు, ప్రధాన కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్య తలెత్తుకుండ చర్యలు

- కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి, జనవరి 7 (శ్రీచక్ర) :**



పట్టణ ప్రజలకు విద్యుత్ సమస్య తలెత్తుకుండా అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు.ఆదివారం 13వ వార్డులో కనిగిరి పట్టణంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ కమిషనర్ నారాయణ రావు పర్యటించారు.పర్యటనలో భాగంగా పట్టణంలోని 13వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేస్తున్న విద్యుత్ స్తంభాలను ఆయన పరిశీలించారు. దశాబ్దాల క్రితం ఏర్పాటుచేసిన విద్యుత్ స్తంభాలు శిధిలా వ్యవస్థకు చేరాయని వాటి స్థానంలో నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడంతో పాటు,వార్డులో లో వోల్టేజ్ వల్ల విద్యుత్ సమస్య తలెత్తుకుండ అదరపు విద్యుత్తు ట్రాన్స్ఫారం ఏర్పాటు చేయనున్నట్లు మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రిజ్వానా ఖాలక్ వైసీపీ నాయకులు రాజేష్ విద్యుత్ అధికారులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్‌తోనే సమాజాభివృద్ధి

- చెకుముకి పోటీల బహుమతుల ప్రధానంలో డీఈవో వెంకటరమణ

**భీమవరం, జనవరి 7 (శ్రీచక్ర) :**

సైన్స్ ను ప్రోత్సహించండి... సైన్స్ తోనే సమాజం అభివృద్ధి చెందుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్. వెంకటరమణ ఉపాధ్యాయులను కోరారు. ఆదివారం విష్ణు స్కూల్లో జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు బహుమతి ప్రధానోత్సవం లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.నేను ఏ పాఠశాలను సందర్శించిన వెనుకబడిన సి, డి తరగతుల విద్యార్థుల పై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వారిని ఉత్తీర్ణులు చేయాలని చెబుతానన్నారు తాను పనిచేసిన విజయనగరం ప్రాంతంలో చేతబడి, చిల్లంగి వంటి మూఢనమ్మకాలు ఉండేవని వాటిపై జనవిజ్ఞాన వేదిక ప్రచారం చేయడం ద్వారా ప్రజలను చైతన్యవంతం చేసిందన్నారు వీధి నాటకాలను సైతం జన విజ్ఞాన వేదిక ప్రదర్శించేదన్నారు.. జిల్లాలో జనవిజ్ఞాన వేదిక సైన్స్ పోటీలను నిర్వహించడం సైన్స్ ప్రచారం చేయడం అభినందనీయం అన్నారు. విజ్ఞానమును పంచడం,పెంచడం ద్వారానే వ్యక్తుల అభివృద్ధి సమాజం అభివృద్ధి జరుగుతుందన్నారు. విద్యాదాత, బాంబే స్వీట్స్ అధినేత బాపిరాజును ఆయన అభినందించారు. పోటీలలో గెలుపొందిన పలువురికి ఆయన జ్ఞాపికలు అందించారు. ఉప విద్యాశాఖ అధికారి శ్రీరామ్ మాట్లాడుతూ పోటీలో పాల్గొన్నవారు తమకు బహుమతులు ,ర్యాంకులు రాలేదని నిరుత్సాహానికి గురికా వద్దన్నారు పోటీల్లో పాల్గొనడం వల్ల పోటీ తత్వం , విజ్ఞానం పెరుగుతాయన్నారు పోటీల్లో పాల్గొనడాన్ని విజయం గా భావించాలన్నారు. ఎంఈఓ వేంద్ర వెంకటేశ్వరరావు, యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి. గోపి మూర్తి, తదితరులు మాట్లాడుతూ విద్యార్థులకు ఇతరులకు సైన్స్ ను పంచడం ద్వారా మంచి జరుగుతుందని సమాజం అభివృద్ధి అవుతుందన్నారు సీనియర్ నాయకులు పోలిశెట్టి గోపాలకృష్ణ గోఖలే మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథంను పెంచడానికి జె వివి దశాబ్దాలుగా కృషి చేస్తుందన్నారు. నోబెల్ పురస్కార గ్రహీత సివి రామన్ ను స్పూర్తిగా తీసుకుని జె వివి ఆవిర్భవించిందన్నారు ప్రముఖ శాస్త్రవేత్త ఎల్లాప్రగడ సుబ్బారావు జన్మించిన భీమవరంలో చెకుముకి జిల్లా సాయి సైన్స్ సంబరాలు చేసుకోవడం అభినందనీయమన్నారు. ఎల్లాప్రగడ సుబ్బారావుకు భారతరత్న పురస్కారం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యదర్శి జామాను లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రజల కోసం ప్రగతి కోసం స్వావలంబన కోసం జెవివి పనిచేస్తుందన్నారు. కన్వీనర్ రేపాక వెంకన్న బాబు అతిథులను ఆహ్వానించి మాట్లాడారు. కోశాధికారి మల్లుల శ్రీనివాస్ మాట్లాడుతూ 250 స్కూల్స్ కి సంబంధించి 14,000 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారన్నారు. పొత్తూరి బాపిరాజు మాట్లాడుతూ విద్యాదానం మహాదానం అని అందుకే తాను విద్యార్థులకు సహాయం అందిస్తానన్నారు దంగేటి గోపాలకృష్ణ గోర్కి, సుకుమార్ తదితరులు మాట్లాడారు. బహుమతులు ప్రధానం సందర్భంగా శాస్త్రవేత్తలు ఎలా ప్రగడ సుబ్బారావు ,ఎమ్మెస్ స్వామినాథన్, జెవివి నాయకురాలు సత్యవతి, సత్యనారాయణమ్మ, సిహెచ్ శ్రీనివాసరావు తదితరులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.సంబరాలు ప్రారంభం సందర్భంగా గౌరవ అధ్యక్షులు డాక్టర్ కే పి ఎస్ ఎన్ వర్మ పతాకావిష్కరణ చేశారు జిల్లా కార్యదర్శి అలుగు జాన్సన్ వందన సమర్పణ చేశారు .అధ్యక్షులు చింతపల్లి ప్రసాద్ ,విష్ణు పబ్లిక్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆర్ సత్యమూర్తి, టీ. వెంకటేశ్వరరావు, సిహెచ్ ఉదయ్ కిరణ్ ,పి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

**పోటీలలో జిల్లా విజేతలు..**

జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో 34 టీముల్లో ప్రథమ స్థానంలో రెండు టీములు నిలిచాయి .యలమంచిలి మండలం మట్లపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులు జి . మాధురి దీక్ష ,ఏ ఆర్ .లక్ష్మి ,జి. మీనాక్షి లు, పాలకొల్లు భారతీయ విద్యా భవన్ కి చెందిన విద్యార్థులు జి .తేజస్వి ఎం .తన్మయ్య,ఆర్ .రిషిత్ లు విజేతలుగా నిలిచారు విజయం సాధించిన ఈ విద్యార్థులు రాష్ట్ర స్థాయి సైన్స్ సంబరాలకు ఎంపికయ్యారు. ఫిబ్రవరి 10, 11 తేదీల్లో పల్నాడు లోని చిలకలూరిపేటలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో వారు పాల్గొంటారు. ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజయం సాధించిన వారికి కూడా ఈసందర్భంగా సర్టిఫికెట్లను అందజేశారు.




# హ్యాపీ కిడ్స్ ప్లే స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు





**భీమవరం, జనవరి 7 (శ్రీచక్ర) :**

పిల్లల్లో మన సంప్రదాయాల పట్ల మంచి అవగాహన కలుగుతుంది అని పిల్లలు మానసికంగా అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు పట్టణంలోని బేతని పేట రోడ్ లో ఉన్న హాపీకిడ్స్ ప్లే స్కూల్ నందు సంక్రాంతి సంబరాలు కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్కూల్ ఫౌండర్, చైర్మన్ యర్రం రాజేష్ కుమార్, పీ.శ్రీకాంత్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పిల్లలకు భారతీయ సంస్కృతి సాంప్రదాయాల పట్ల ఈ 3 నుండి 5 సంవత్సరాలు వయసు కలిగిన పిల్లలకు ఇంత వివరణ ఇవ్వడం చాలా అద్భుతంగా ఉందని ఈ విధంగా చేయడం వల్ల పిల్లల్లో మన సంప్రదాయాల పట్ల మంచి అవగాహన కలుగుతుంది అని పిల్లలు మానసికంగా అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు ఈ సంధ్బంగా ముగ్గుల పోటీలు, తంబోల,కుర్చీల ఆటలు, నిర్వహించి బహుమతులు అందజశారు ఈ కార్ర్యమానికి లలిత,సంధ్య, గాయత్రి, ఇందూజ, అంజలి, లక్ష్మి, మహాలక్ష్మి, మరియు బందెల సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తాళాలు బద్దలు కొట్టిన, నోటీసులు ఇచ్చిన, యస్మాను ప్రయోగించిన అదరం బెదరం




**భీమవరం, జనవరి 7 (శ్రీచక్ర) :**

అంగన్‌వాడీల సమ్మెలో భాగంగా 24 గంటల రిలే నిరాహార దీక్షలు రెండవ రోజు యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి జి గోపి మూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె విరమించేది లేదు అంటూ అడ్డగోలు జీవోలును లెక్కచేయం అంటూ అంగన్వాడీలు పెద్ద ఎత్తున నినదించారు. ఈ సందర్భంగా గోపి మూర్తి మాట్లాడుతూ అంగన్వాడీలు చేస్తున్న సమ్మె ప్రభుత్వం ఆగడాలను బట్టబయలు చేస్తుందన్నారు. అక్క చెల్లెమ్మలు, అన్నదమ్ములు అంటూ సంబోధించే సీఎం గారు ప్రజల మీద అడ్డకోలు చట్టాలను తెచ్చి ప్రయోగించడం అత్యంత దుర్మార్గమైన విషయం అన్నారు. తాళాలు బద్దలు కొట్టడం ఒక రకమైన మొండి వైఖరి అయితే అధికారులతో నోటీసులు ఇప్పించడం, చివరకు ఎస్మా వంటి చట్టాన్ని ప్రయోగించడం ప్రభుత్వ భయాన్ని తెలియచేస్తుందని అన్నారు. వివిధ రకాల ఉద్యోగులు కార్మికులు సమ్మె బాట పట్టారంటే అది ప్రభుత్వ వైఫల్యం మేనన్న విషయాన్ని ప్రభుత్వం గమనించాలన్నారు. యుటిఎఫ్ నాయకులు కనకదుర్గ మాట్లాడుతూ అంగన్వాడీలు ఒంటరిగా లేరని అనేక సంఘాల మద్దతుతో అంగన్వాడీల సమ్మె కొనసాగుతుంది అని అన్నారు. అంగన్వాడీలు కచ్చితంగా విజయం సాధిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా నాయకత్వం నిరాహార దీక్షలో కూర్చున్న వారికి దండలు వేసి రెండవ రోజు నిరాహార దీక్షను ప్రారంభించారు. దీక్షలో కే తులసి, పి నాగరత్నం, ఏ లక్ష్మి, మనీ, కనకమహాలక్ష్మి మాధవి, శాంతి కుమారి, దుర్గ ఉన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు విజయరామరాజు, రామభద్రం,పట్టాభి రామయ్య,సీతారామరాజు సిఐటియు నాయకులు జే ఎన్ వి గోపాలం, బి వాసుదేవరావు, డి కళ్యాణి ఎం ఆంజనేయులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక మానసిక ప్రశాంతతకు హరికథ

- ఎప్పటికీ హరికథకు ఆదరణ తగ్గదు
- అన్నమచార్య ప్రాజెక్ట్ హరికథ కళాకారిణి కృష్ణకుమారి

**భీమవరం, జనవరి 7 (శ్రీచక్ర) :**



ఆధ్యాత్మిక మానసిక ప్రశాంత తకు హరికథ ఎంతో మంచిదని, ఎప్పటికీ హరికథకు ఆదరణ తగ్గదని తిరుమల తిరుపతి దేవస్థానం అన్న మాచార్య ప్రాజెక్ట్ ఆస్థాన హరికథ కళాకారిణి జంధ్యాల కృష్ణకుమారి అన్నారు. భీమవరం త్యాగరాజ భవ నంలో జరుగుతున్న 105వ త్యాగ రాజ ఆరాధనోత్సవాలకు వచ్చిన కృష్ణకుమారిని సత్కరించారు. హరికథ లో అన్నమాచార్య చరిత్ర, వెంకటేశ్వర వైభవంపై శిక్షణ తీసుకున్నానని, తరువాత 1983లో ఆస్థాన హరికథ కళాకారిణిగా స్వామివారికి సంకీర్తన సేవా చేసే భాగ్యం కలిగిందని అన్నారు. 37 ఏళ్లపాటు నిర్విరామంగా హరికథ కళాకారిణిగా చేస్తున్నానని, హరికథకు ప్రతిచోట విశేష ఆదరణ లభిస్తుందని, హరికథలో మొదటి గురువు నారదుడు, తుంబురుడు అని, వారి సంకీర్తనలతో గానం చేసే వారని అన్నారు. తన చిన్నతనం నుంచే హరికథ మక్కువపై ఇంట్లో ప్రోత్సహించి నేర్పించారని అన్నారు. హరికథను 105 ఏళ్లుగా త్యాగరాజ ఆరాధోత్సవాలలో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ వైభవ మహోత్సవంలో పాల్గొనడం అందంగా ఉందన్నారు.

# మున్సిపల్ వర్కర్స్ యొక్క న్యాయమయిన డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలి




- ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ భీమవరం పట్టణ కార్యదర్శి చెల్లబోయిన రంగారావు

**భీమవరం, జనవరి 7 (శ్రీచక్ర) :**

రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల సమ్మె ఉధృతంగా కొనసాగుతూ ఆదివారం నాటికి 13 రోజులు చేరుకున్నది. తమ న్యాయిమయిన డిమాండ్ల పరిష్కారం కోసం కార్మికులు రోడ్డెక్కారు. ప్రభుత్వం మొండి వైఖరి వదిలి వారు ఎలక్షన్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరుతూ ఈ రోజు భీమవరం మున్సిపల్ ఆఫీస్ వద్ద అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని నినదించారు. ఈ సందర్భంగా ఎ ఐ టీ. యూ. సీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ భీమవరం పట్టణ కార్యదర్శి చెల్లబోయిన రంగారావు , సీ ఐ టీ యూ నుండి వాసుదేవరావు మాట్లాడుతూ, వర్కర్స్ యొక్క న్యాయమయిన డిమాండ్స్ అయిన సమాన పనికి సమాన వేతనమ్ 26,000 ఇవ్వాలని, అప్కస్ కార్మికులను పెర్మనెంట్ చేయాలని, క్లాప్ డ్రైవర్స్ వేతనం 18500 ఇవ్వాలని, కోరుతూ మిగిలిన సమస్యలు పరిస్కారం అయ్యేంతవరకు ఓర్పుతో ఉద్యమంలో పాల్గొని మన హక్కులు కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జే ఏ సీ కమిటీ మెంబెర్స్, కార్యకర్తలు, కార్మికులు పాల్గొన్నారు.

# పెన్నాడు గ్రామంలో అయోధ్య శ్రీరాముని అక్షింతల పంపిణీ ఊరేగింపు

**భీమవరం, జనవరి 7 (శ్రీచక్ర) :**

పాలకోడేరు మండలం పెన్నాడ గ్రామంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ సీనియర్ నాయకులు కెవి రమేష్ ఆధ్వర్యంలో అయోధ్య శ్రీరాముని అక్షింతల పంపిణీ ఊరేగింపు కార్యక్రమం జరిగి నది. నాగుల చెరువు గట్టున ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయము నుండి ఊరేగింపుగా బయలుదేరి గ్రామంలో ఇంటింటికి అక్షింతలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పాలకోడేరు మండల అధ్యక్షులు ఐ కే రాజు, ఎస్సీ మోర్చా పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు ఇంజేటి వెంకటేశ్వర్లు, కార్యదర్శి ప్రసాదం ఏడుకొండలు ,ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి వేంద్ర పెద్దిరాజు, ఆర్ఎస్ఎస్ మరియు బిజెపి నాయకులు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.




# అంగన్‌వాడీల పోరాటం పట్ల నీరో చక్రవర్తిలా వ్యవహరిస్తున్న పభుత్వం

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జేఎన్వి గోపాలన్




**భీమవరం, జనవరి 7 (శ్రీచక్ర) :**

సాగర మధనం జరిగేటప్పుడు ముందు విషం వచ్చింది తరువాత అమృతం వచ్చిందని మన పోరాటంలో కూడా విషం లాంటి యస్మాను ప్రయోగించారు తరువాత సమస్యలు పరిష్కరించడం తప్పదని సిఐటియు జిల్లా అధ్యక్షులు జేఎన్వి గోపాలన్ అన్నారు. అంగన్వాడీల సమ్మెలో భాగంగా 27వ రోజు సమ్మె నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం యస్మాను ప్రయోగించడం కోసం తీసుకొచ్చిన జీవోను ఆదివారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు గోపాలన్ మాట్లాడుతూ అంగన్వాడీల పోరాటానికి భయపడి మనకు సంబంధం లేని చట్టాన్ని మన మీద రుద్దుతూ నిర్బంధాన్ని ప్రయోగించే ప్రయత్నం చేస్తుందని దీనివల్ల మన పోరాటం పట్ల ప్రభుత్వానికి ఉన్న భయం తేటతెలమవుతుందని అన్నారు. మనకు వేతనాలు పెంచుతూ గ్రాడ్యుటీని అమలు చేస్తూ జీవోను తీసుకు రమ్మంటే మన మీద నిర్బంధాన్ని ప్రయోగించే జీవోను తీసుకురావడం అంటే అక్క చెల్లెమ్మల పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధత ఏ పాటిదో స్పష్టమవుతుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 27 రోజులుగా సాగుతున్న అంగన్వాడీల పోరాటం పట్ల నీరో చక్రవర్తిలా ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. అంగన్వాడీల సమ్మెకు మద్దతునిస్తూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు మెంటే పార్థసారథి మాట్లాడుతూ అంగన్వాడీల సమ్మె వారి పోరాటాలు ప్రభుత్వానికి దడ పుట్టిస్తున్నాయని అన్నారు. అబద్దాలను ప్రచారం చేసుకుంటూ నిర్బంధాలను ప్రయోగిస్తూ అంగన్వాడీలను భయపెట్టాలని చూస్తే పరాభవం తప్పదని ఆయన అన్నారు. అంగన్వాడీల సమ్మెకు ప్లాట్ రిక్షా వర్కర్స్ యూనియన్ కార్మికులు పెద్ద ఎత్తున కదిలి వచ్చి సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వాసుదేవరావు, ఎం ఆంజనేయులు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు డి కళ్యాణి, తులసి, లక్ష్మి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# దెందులూరు ఎస్ఐగా స్వామి

**దెందులూరు, జనవరి 07 (శ్రీచక్ర) :**



దెందులూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణతో పాటు లాండ్ ఆర్డర్ పరిరక్షణకు ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తానని నూతనంగా దెందులూరు సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్ఐ) బాధ్యతలు చేపట్టిన స్వామి అన్నారు. ఈ సందర్భంగా దెందులూరు పోలీస్ స్టేషన్ లో బాధ్యతలు చేపట్టిన ఎస్సై కే.స్వామి భాధ్యతలు చేపట్టారు. ఈయన చేబ్రోలు తో పాటు పలు పోలీస్ స్టేషన్ లలో ఎస్సైగా పనిచేశారు.

# కోడిపందాలు, పేకాట వంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

● జిల్లా ఎస్పీ యు. వి. రవి ప్రకాష్

**భీమవరం, జనవరి 7 (శ్రీచక్ర) :**

కోడిపందాలు, పేకాట, నిర్వాహకుల పై కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్ర, రాష్ట్ర మరియు సుప్రీంకోర్టు ఆదేశానుసారం జిల్లాలో కోడిపందాలు మరి పేకాట నిర్వహించడానికి ఎటువంటి అనుమతులు లేవని ఎటువంటి వదంతులు నమ్మవద్దని పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ యు వి రవి ప్రకాష్ ఆదివారం తెలిపారు. కోడిపందాలు, పేకాట, నిర్వాహకుల పై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ముఖ్య ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. సంఘ వ్యతిరేక కార్యకలాపాలైన కోడిపందాలు, జూదం వంటి వాటి వలన అనేక మంది సులభంగా వచ్చే అధిక డబ్బులకు ఆశపడి పందాలు కాసి వారి ధనాన్ని నష్టపోతున్నారన్నారు. దీనివలన వారి కుటుంబాల జీవనవిధానం అస్తవ్యస్తం అయ్యే అవకాశం ఉందన్నారు. కనుక జిల్లాలో ఎక్కడ కోడిపందాలు, జూదం నిర్వహించకుండా వుండేందుకు గతంలో వీటిని నిర్వహిస్తూ, ఆడుతూ పట్టుబడిన వారు మరల వాటి జోలికి వెళ్లకుండా బైండవర్ చెయ్యడం జరుగుతుందన్నారు. గతంలో కోడిపందాలు, పేకాట నిర్వహించిన ప్రదేశాలపై, నిర్వాహకులపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎవరైనా జిల్లాలో కోడిపందాలు నిర్వహించినా, పందేలు నిర్వహణకు స్థలాలు, భూములు ఇచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొందరు యువకులు జూదం అనే వ్యసనానికి బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. జూదంలో కోల్పోయిన డబ్బులను సంపాదించడానికి చిన్నచిన్న దొంగతనాలు చేయటానికి సైతం వెనుకాడట్లేదన్నారు. శాంతిభద్రతలను అదుపులో ఉంచుట కొరకు అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనే వారిని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని ఉపేక్షించబోమన్నారు. జిల్లాలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కి లేదా డయల్ 100, 112 లేదా జిల్లా కంట్రోల్ రూమ్ 9154965935 నంబర్ లకి ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని, దీని వలన ప్రజలకు మెరుగైన సేవలను అందించగలుగుతామని ఎస్పీ తెలిపారు.



## పోలవరం నిర్వాసితులకు అండగా ఉంటాం



**చింతూరు, జనవరి 7 (శ్రీచక్ర) :**

పోలవరం నిర్వాసితులకు అండగా ఉంటామని నూతనంగా ఎన్నికైన విలీన మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు అన్నారు.చింతూరు అధ్యక్షులు ఎండి.హబీబ్, వరరామచంద్రాపురం అధ్యక్షులు లీలా కృష్ణ నాగేంద్ర ప్రసాద్,కూనవరం అధ్యక్షులు శ్రీమంతుల.వెంకటరమణ, ఎటపాక అధ్యక్షులు నక్క. వెంకన్న లు ఆదివారం మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అధిష్టానం తమను మండల అధ్యక్షులుగా నియమించడం పట్ల ఆనందంగా ఉంది అన్నారు.విలీన మండలాల్లోని పోలవరం నిర్వాసితులకు అండగా ఉండి పరిహారం, పునరావాసం పై పోరాటం చేస్తామని తెలిపారు. వైయస్సార్సీపి ప్రభుత్వం లో పంచాయతీలకు నిధులు లేక పాలన పడకేసిందని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే పోలవరం నిర్వాసితులకు సరియైన న్యాయం చేకూరుతుందని అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు.

## శ్రీ మావుళ్ళమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలి

● ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్
● జనవరి 13 నుండి ఫిబ్రవరి 9 వరకు ఉత్సవాలు



**భీమవరం, జనవరి 7 (శ్రీచక్ర) :**

భీమవరం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి అన్ని శాఖలు, ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, నీరుల్లి కాయగూరల పండ్ల వర్తకులు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు కలిసికట్టుగా పనిచేయాలని ప్రభుత్వ విప్ భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం సాయంకాలం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఉత్సవాలపై ఆర్డీవో శ్రీనివాసులు రాజు అధ్యక్షతన కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ గత 60 సంవత్సరాలుగా నీరుల్లి కాయగూరల పండ్ల వర్తక సంఘం ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయం. అన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను చూడాలని తెలిపారు. అలాగే పోలీసు, రెవిన్యూ మున్సిపాలిటీ, విద్యుత్ శాఖ, ఆలయ ట్రస్ట్ బోర్డుసభ్యులు, ఆలయ సిబ్బంది అందరూ కలిసికట్టుగా ఉత్సవాలను దిగ్విజయం చేయాలని పేర్కొన్నారు. ఆర్డీవో శ్రీనివాసులు రాజు మాట్లాడుతూ జనవరి 13వ తేదీ నుంచి ఫిబ్రవరి 9వ తేదీ వరకు జరిగే ఉత్సవాలు తమ వంతు సహాయ సహకారాలు పూర్తిగా అందిస్తామని పేర్కొన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా క్రమ బద్ధీకరించేందుకు పోలీసులు సహాయ సహకారాలు అందించాలన్నారు. డీఎస్పీ బి శ్రీనాథ్ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో అదనపు సిబ్బందిని నియమిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో, దేవాదాయ శాఖ తనిఖీదారు వి. వెంకటేశ్వరరావుఅగ్నిమాపక సిబ్బంది, విద్యుత్ శాఖ, ఆర్టీసీ, సిబ్బంది, ఆలయ చైర్మన్ మానేపల్లి నాగేశ్వరరావు, ఆలయ సహాయ కమిషనర్ ఎర్రంశెట్టి భద్రాజి,, ట్రస్టీలు వెంకట రామారావు, రామాయణం సత్యనారాయణ, గోపిశెట్టి విజయలక్ష్మి, సిహెచ్. శేషగిరిరావు. తాళ్లపూడి భాగ్యలక్ష్మి, నల్లం లోకనాథం, పసుపులేటి వాసు, నీరుల్లి కూరగాయ పండ్ల వర్తక సంఘం అధ్యక్షులు టి ఏడుకొండలు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు రామాయణం గోవిందం. తదితరులు పాల్గొన్నారు.

## కమ్మవారిపాలెంలో సిసి రోడ్ల నిర్మాణానికి భూమిపూజ

**జలదంకి, జనవరి 8 (శ్రీచక్ర) :**



జలదంకి మండలంలోని కమ్మవారిపాలెం పంచాయతీ పరిధిలో 40 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రోడ్లకు ఆదివారం వైసీపీ మండల కన్వీనర్ పాలవల్లి మాల కొండారెడ్డి, సర్పంచ్ తమ్మినేని సతీష్ లు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పాలవల్లి మాలకొండ రెడ్డి మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి కోసం 40 లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయి అన్నారు. మేకపాటి కుటుంబంతోనే అభివృద్ధి, అభివృద్ధి అంటేనే మేకపాటి కుటుంబం అని పాలవల్లి స్పష్టం చేశారు. సోదరుడు తమ్మినేని సతీష్ పంచాయతీని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నారని, పంచాయతీకి సతీష్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి ఇస్కా మదన్మోహన్ రెడ్డి, కోర్సపాటి రామిరెడ్డి ,సురే శేషారెడ్డి, దేవరపల్లి మధు రెడ్డి, ఏ ఈ వాణి, సచివాలయ సిబ్బంది వేణు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యానాది సంఘాల మహాకూటమి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బ్రాహ్మణక్రాక సర్పంచ్ ఇండ్ల సుధాకర్

**జలదంకి, జనవరి 8 (శ్రీచక్ర) :**



యానాది సంఘాల మహాకూటమి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా జలదంకి మండలం బ్రాహ్మణక్రాక పంచాయతీ సర్పంచ్ ఇండ్ల సుధాకర్ ని యానాది సంఘాల మహాకూటమి రాష్ట్రఅధ్యక్షులు బి. వెంకటపతి నియమించారు. జలదంకి మండలం బ్రాహ్మణక్రాక సర్పంచ్ ఇండ్ల సుధాకర్ ని నియమించడంతో మండలంలోని పలువురు ఎస్సీ ఎస్టీ సంఘాల నాయకులు సుధాకర్ కి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ యానాది సంఘాల మహాకూటమి జిల్లా కమిటీ తో వర్కింగ్ ప్రెసిడెంట్ గా అవకాశం కల్పించిన వెంకటపతికి కృతజ్ఞతలు తెలిపారు. యానాదుల అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తారని తెలిపారు. త్వరలో మండలంలోని 17 పంచాయతీలలో గిరిజన కాలనీలలో పర్యటించి వారి సమస్యలను తెలుసుకొని ప్రభుత్వానికి తెలియజేసి వారికి న్యాయం జరిగేటట్లు పోరాడుతానని సుధాకర్ తెలిపారు.

## జయహెూ బిసి ప్రచార రథాలను ప్రారంభించిన తెదేపా నేతలు

● ప్రారంభించిన జిల్లా తెలుగుదేశం పార్టీ ముఖ్య నేతలు





**నెల్లూరు, జనవరి 8 (శ్రీచక్ర) :**

నెల్లూరు నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జయహెూ బిసి ప్రచార రథాలను ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్, జిల్లా టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, మాజీ మంత్రి వర్యులు పొంగూరు నారాయణ తో, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పి చంచల బాబు యాదవ్, చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తదితరుల ముఖ్య నేతలు అందరూ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రచార రథాలు పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని బీసీలకు వైసీపీ ప్రభుత్వం ఏర్పడినప్పుడు జరిగిన దాడులు, అక్రమ కేసులు, వేధింపులు తదితర వివరిస్తూ వారిని చైతన్య పరుస్తూ అలాగే తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బీసీలు కోసం ప్రవేశపెడుతున్న బిసి రక్షణ చట్టం ద్వారా జిల్లాలోని బీసీలకు తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడితే తద్వారా జరిగే మేలు వివరించడం జరుగుతుంది అని తెలిపారు. అలాగే తెలుగుదేశం పార్టీలో బీసీలకు ఉన్నటువంటి ప్రాధాన్యత , బీసీలు కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయడమే కాకుండా తద్వారా నిధులు కేటాయించి బీసీలను ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా వారి అభివృద్ధికి చేపట్టే కార్యక్రమాలు వివరిస్తూ చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జయహెూ బిసి పుస్తక ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని బీసీ ముఖ్య నేతలు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్‌లు పంపిణీ చేసిన సమన్వయకర్త మేకపాటి

**ఉదయగిరి/వింజమూరు, జనవరి 8 (శ్రీచక్ర) :**

వింజమూరు మండల పరిషత్ కార్యాలయంలో ఉదయగిరి వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా పెంచిన పెన్షన్ లును లబ్ధిదారులకు పంపిణీ చేశారు. వాటితో పాటు నూతనంగా మంజూరైన 103 పింఛన్లను కూడా పంపిణీ చేశారు. మండలంలో మొత్తం 5782 పింఛన్లు కాగా ఒక కోటి 73 లక్షల పదివేల 500 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమానికి జడ్పిటిసి గణపం బాలకృష్ణారెడ్డి, ఎంపీపీ ఐ మోహన్ రెడ్డి, ఈవోపీఆర్డి కామేశ్వరరావు, స్థానిక సర్పంచ్ ఎన్ సుజనా, మండల వైసీపీ కన్వీనర్ రేవునూరి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవడంలో మొదటి స్థానంలో ఉంటాడన్నారు. పేద ప్రజల సంక్షేమం ఆలోచించి ప్రతి పథకాన్ని అన్ని విధాల ఉపయోగపడేలా అమలు పరుస్తున్నారని తెలిపారు. అలాగే సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు అనుకూలంగా పథకాలు రచించుకొని అమలు పరుస్తూ వారి శ్రేయస్సును కాంక్షిస్తున్నారన్నారు. చిన్న పిల్లలను అంగన్వాడీ కేంద్రంలో చేర్పించడం వారి ఎదుగుదలకు పౌష్టికాహారాన్ని అందించడం ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు విద్యా సామాగ్రిని అందించడం మధ్యాహ్నం భోజనాన్ని అందించడం తదితర పథకాలను అమలు పరుస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. అలాంటి ముఖ్యమంత్రి మన దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో



పింఛన్ పొందాలంటే అనేక కష్టాలు పడాల్సి వచ్చేదని కార్యాలయాలు చుట్టూ తిరుగుతూ జన్మభూమి కమిటీలు వలన కేవలం కొద్ది మందికే పెన్షన్లు అందేవని అన్నారు.ప్రస్తుత ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందిస్తున్నారు. దుర్మార్గ పాలన అందించిన తెలుగుదేశం ప్రభుత్వమేనని పొరపాటున అలాంటి ప్రభుత్వానికి మద్దతు ఇచ్చినామంటే ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఏప్రిల్ మేలో ఎన్నికలు రాబోతున్నాయని ప్రతి ఒక్కరూ ఆలోచించి తిరిగి వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు సాగాలంటే నన్ను గెలిపించాలని ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని గెలిపించుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో లేనిపోని మాటలు చెబుతూ 1000 లేదా 2000 తీసుకోమంటూ ముందుకు వస్తారని అలాంటి వారి మాటలు నమ్మి మోసపోవద్దని మంచి మనసుతో ఆలోచించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మలిరెడ్డి విజయ్ కుమార్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ పోల్బోయిన వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సభ్యులు గవ్వల మల్లికార్జున, పల్లా పురుషోత్తం, ఏకశిరి భవాని, డేగ వంశీ, జిల్లా మహిళా సంయుక్త కార్యదర్శి నాగమణి, జె సి ఎస్ కన్వీనర్ పల్లాల ప్రసాద్ రెడ్డి, ఉంటా నరసింహులు, నరసింహారెడ్డి, భయపరెడ్డి విజయకృష్ణారెడ్డి, ఎమ్ రాజారెడ్డి, కొండారెడ్డి, రామయ్య, వై కొండల్రావు, రోడ్డ కొండయ్య, దాట్ల రమణారెడ్డి, భోగి రెడ్డి రమణారెడ్డి, రావూరి సుధాకర్ రెడ్డి, పంచాయితీ ఈవో బి శ్రీనివాసరెడ్డి కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అధ్వానంగా గూడూరు రోడ్లు, పరిసర ప్రాంతాలు

**గూడూరు రూరల్, జనవరి7(శ్రీచక్ర) :**

గూడూరు మున్సిపాలిటీ పరిస్థితి చెత్తకి కేరాఫ్ అడ్రస్ గా మారిపోయింది ఎక్కడ చూసినా చెత్త గుట్టలు గుట్టలుగా పేరుకు పోయి అధ్వానంగా తయారయ్యి వ్యాధులు సోకే పరిస్థితికి దిగజారిపోయింది . అంతేకాకుండా ఈ చెత్త నుండి వచ్చే వాసన ఎక్కువగా ప్రబలిపోతూ ఉండటంతో అక్కడున్న ప్రజలు తట్టుకోలేక నాన్న ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది దోమలు అధికంగా పెరిగిపోయి ఇళ్లల్లోకి వచ్చేస్తూ ఉండడంవల్ల ఇంట్లో ఉండలేని పడుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఇంకా ఇలాగే కొనసాగితే గూడూరు మున్సిపాలిటీ పరిస్థితి ఏ స్థితికి దిగజారి పోతుందో అని గూడూరు ప్రజలు. ఈ భయాందోళనలో మున్సిపాలిటీ కార్మికులకు ఎప్పుడు సమ్మెను విరమిస్తారని ఈ చెత్త దోమల నుండి మమ్మల్ని ఎప్పుడూ విముక్తి చేస్తారని ఎదురుచూపులు చూస్తున్న గూడూరు ప్రజలు ఇది తెలుసుకున్న మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ ఆర్డీవో కిరణ్ కుమార్ పట్టణ ప్రజలు. అండగా నేనున్నాను అంటూ నా స్వయంగా ఆయనే రంగంలో దిగి ప్రజలు పడే ఇబ్బందులు తెలుసుకొని కొంతమంది ప్రైవేటు వ్యక్తుల చేత మున్సిపాలిటీ నీ పరిశుభ్రం చేసే పనిలో పడ్డారు. గూడూరు ఆర్డిఓ సీసీ మరియు మున్సిపాలిటీ శాఖ వారు అర్ధరాత్రి 12 గంటల సమయంలో చెత్తను తొలగించేందుకు జెసిబి ట్రాక్టర్లను ప్రైవేటు వ్యక్తులు చేత ఎత్తిచ్చే ప్రయత్నిస్తుంటే మున్సిపాలిటీ కార్మికులు అడ్డుకొని ఆందోళన చేపట్టారు పోలీసులకి కార్మికులకి మధ్య వాగ్వాదం జరిగి కాసేపు వాహనాలను ఆపివేశారు ఆర్డీవో సిసి అఖిల్ చాకచక్యంగా వ్యవహరించి రెండవ పట్టణం నందు కొన్ని కొన్ని ఏరియాల్లో చెత్త తొలగించే ప్రయత్నం చేశారు మున్సిపాలిటీ కార్మికులు అక్కడికి చేరుకొని ఎత్తిన చెత్తను కింద పారబోయించి ఆ ట్రాక్టర్లను వెనక్కి పంపించడం జరిగింది మా సమ్మె ఆపేంతవరకు ఈ చెత్తను తొలగించే వీలులేదని చెత్తను ఎత్తే ప్రయత్నం చేస్తే సమ్మెను తీవ్ర ఉధృతం చేస్తామని ఎంత దూరమైన వెళ్లడానికి మున్సిపాలిటీ కార్మికులు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం మాకు ఇచ్చిన వాగ్దానాలన్నీ నెరవేర్చి మాకు తోడ్పడాలని అలా చేయని యెడల ఉద్యమాన్ని మరింత తీవ్రస్థాయికి తీసుకెళ్తామని మున్సిపాలిటీ కార్మికులు తెలియజేశారు




# పీ.ఎస్సార్ ట్రస్టు తరపున ప్రగతి సేవా సంస్థకు రూ. లక్ష విరాళం



**గూడూరు, జనవరి 7 (శ్రీచక్ర) :**

గూడూరు పట్టణంలోని కరణాలవీధిలో ఏర్పాటై ఉన్న వైకాపా నేత పొనకా శివకుమార్ రెడ్డి నివాసానికి ప్రగతి సేవాసంస్థ ప్రతినిధులు చేరుకుని శివకుమార్ రెడ్డి దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అలాగే వారు కూడా సంస్థ ప్రతినిధులకు శుభాకాంక్షలు చెప్పారు గూడూరు పట్టణంలోని కరణాలవీధిలో నివాసముంటున్న వైకాపా నేత పొనకా శివకుమార్ రెడ్డి నివాసానికి ఆదివారం ప్రగతి సేవాసంస్థ ప్రతినిధులు చేరుకున్నారు.స్వచ్ఛఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ, వైకాపా నేత శివకుమార్ రెడ్డికి వారు నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.కొద్దిసేపు సంస్ద చేపట్టే కార్యక్రమాలను పొనకా దంపతులకు సంస్ద అద్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ తదితరులు వివరించారు అనంతరం శివకుమార్ రెడ్డి,దేవసేనమ్మ దంపతులను సంస్ద అద్వర్యంలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.వారు కూడా సంస్ద ప్రతినిధులు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా స్వచ్ఛఆంధ్ర సంస్ద చైర్ పర్సన్ దేవసేనమ్మ మాట్లాడుతూ..ప్రగతి సేవాసంస్ద అద్వర్యంలో విరివిగా సేవా కార్యక్రమాలు జరుగుతున్నాయని కొనియాడారు.పేదలకు చేయూత అందించే ఈ సంస్దకు దాతలు కూడా సహకారం అందించాలని కోరారు..పీ.ఎస్సార్ ట్రస్టు ద్వారా తమవంతుగా సంస్ద సేవా కార్యక్రమాలకు లక్ష రూపాయల నగదును అందజేయనున్నట్లు ఆమె ప్రకటించారు అలాగే సంస్ద అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రస్దాయిలో పదవి పొందిన దేవసేనమ్మ, వైకాపా నేత శివకుమార్ రెడ్డి గూడూరును అభివృద్ది పధంలో నడిపిస్తున్నారని కొనియాడారు.ప్రగతి సంస్ద నిధికి లక్ష రూపాయలు ప్రకటించడం సంతోషంగా ఉందని,వారికి కృతజ్ఞతలు చెప్పుకుంటున్నట్లు ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో సంస్ద ప్రతినిధులు కాటూరి శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, జి.చంద్రశేఖర్, రాము, రామ్మోహన్ రావు,దయాకర్,రమేష్,సతీష్,వెంకటేశ్వర్లు,ముని ప్రసాద్, కుమార్ నాయుడు,డీన్ శ్రీహరి,క్రిష్ణారెడ్డి,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# 22వ జాతీయ ప్యారా అథ్లెటిక్స్‌కు ఏపికైన పురుషోత్తం

**గూడూరు రూరల్, జనవరి 7 (శ్రీచక్ర) :**



22వ జాతీయ ప్యారా అథ్లెటిక్స్ క్రీడలకు గూడూరు పట్టణానికి చెందిన పురుషోత్తం (అవినాష్)దివ్యాంగ క్రీడా కారుడు ఎంపికయ్యారు.నెల 9వ తేదీ గోవాలో సగ్ అథ్లెటిక్స్ స్టేడియంలో ఇంటర్నేషనల్ పర్పుల్ పర్పుల్ ఆధ్వర్యంలో జరగనున్న 22 వ నేషనల్ పర అథ్లెటిక్స్ ఛాంపియన్ 2024 క్రీడలలో షాట్ పుట్, జావ్లిగ్ త్రో ఎఫ్ 46 క్యాటగిరిలో అన్వేష్ ఎంపికయ్యారు. ఆంధ్ర నుండి మొత్తం 46 మంది ఎంపిక అవ్వగా వీరిలో గూడూరు పట్టణానికి చెందిన అన్వేష్ ఎంపిక ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అన్వేష్ కు పట్టణ కి చెందిన పలువురు క్రీడాకారులు అభినందనలు తెలిపారు.

# 75 లక్షల మందికి ఉచితంగా గ్యాస్



**బాలాయపల్లి, జనవరి 7 (శ్రీచక్ర) :**

ప్రభుత్వం ఉజ్వల యోజన కింద కొత్తగా 75 లక్షల మందికి ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయడం జరిగిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వెంకటగిరి నియోజకవర్గ కన్వీనర్ ఎస్. ఎస్. ఆర్ నాయుడు పేర్కొన్నారు.ఆదివారం మండలంలోని మన్నూరు గ్రామపంచాయతీలో “వికసిత్ భారత్ సంకల్పయాత్ర “ కార్యక్రమం జరిగింది.ఈసందర్భంగా ఆయన మాట్లాడూతూ జన్దన్ యోజన కింద దేశ మొత్తం మీద 50 కోట్ల మందికి జీరో బ్యాలెన్స్ అకౌంట్లను కల్పించారని, విశ్వకర్మ యోజన కింద 18 కులాల చేతివృత్తుల వారికి 15 రోజులపాటు శిక్షణ ఇచ్చి ఆ శిక్షణలో రోజుకి 500 రూపాయలు బత్తా ఇచ్చి 15 రోజుల తర్వాత వారికి అవసరమైన పనిముట్లను 15 వేల రూపాయల వరకు విలువ చేసే పనిముట్లను కేంద్ర ప్రభుత్వం ఇస్తుందని, అంతేకాకుండా వీటి ద్వారా తక్కువ వడ్డీతో రుణాలు ఇస్తున్నారని వాటిని అందరూ సద్వినియోగపరుచుకోవాలని తెలియజేశారు. అలా అనేక కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి, వాటి ప్రయోజనాల గురించి వివరించారు. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలందరికీ తెలియజేసే విధంగా అధికారులు చూసుకోవాలని, అర్హులైన వారందరికీ అవి అందేలా చేయాలని,అది ప్రభుత్వ అధికారుల విధి అని తెలియజేశారు.ఆయుష్మాన్ భారత్ కార్డుల పంపిణీ క్యాలెండర్లు,తొమ్మిది సంవత్సరాల సుపరిపాలన కరపత్రములు, అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాలాయపల్లి మండల అధ్యక్షులు నీలకంఠం మురళి, మాజీ మండల అధ్యక్షుడు కొండూరు సుధాకర్ ,మండల నాయకులు ఆనందయ్య, వెంకట రమణయ్య, వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు, భారతీయ జనతా పార్టీ మండల మరియు గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డయల్ యువర్ కమిషనర్ మరియు స్పందన

● కమిషనర్ హరిత

**తిరుపతి, జనవరి7(శ్రీచక్ర) :**



డయల్ యువర్ కమిషనర్ మరియు స్పందన కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోండని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జనవరి 8వ తేది సోమవారం ఉదయం 9:30 గంటల నుండి 10:30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం అదేవిధంగా అర్జీలు, పిర్యాధులు ఇచ్చేవారికి కోసం ఉదయం 10:30 నుండి “స్పందన” కార్యక్రమం జరుగుతుందన్నారు. పోన్ ద్వారా పిర్యాధులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ హరిత తెలియజేసారు పిఆర్ఓ మునిసిపల్ కార్పొరేషన్, తిరుపతి.

# టీడీపీ నాయకులు భయపడ్డారు : దేవిక చౌదరి



**బాలాయపల్లి, జనవరి 7 (శ్రీచక్ర) :**

వెంకటగిరి నియోజకవర్గంలో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్రకు వచ్చిన జనాభాను చూసి టిడిపి భయపడ్డారని వైయస్సార్సీపి రాష్ట్ర అధికార మహిళా ప్రతినిధి రావి దేవిక చౌదరి పేర్కొన్నారు. ఆదివారం బాలాయపల్లి మండల కేంద్రంలో ఉన్న దేవిక చౌదరి బంగ్లాలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన ప్రతి మాటను అమలు చేసిన మహోన్నతమైన వ్యక్తి అన్నారు. సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబాన్ని పలకరిస్తున్నారని గుర్తు చేశారు. మన నియో జకవర్గ ముద్దుబిడ్డ గల్లీ నుంచి ఢిల్లీ వరకు రాజకీ యం నేర్పించినా దివంగత మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి తనయుడు రామ్ కుమార్ రెడ్డి ని వెంకటగిరి నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని మంత్రిగా చేసుకునేందుకు ప్రతి ఒక్కరు శక్తివంతుడు లేకుండా పని చేయాలని కోరారు. నేడు వెంకటగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందిందంటే జనార్దన్ రెడ్డి పుణ్యమన్నారు. ప్రతి ఒక్కరూ సైనికులాగా పనిచేసే రాంకుమార్ రెడ్డి ని గెలిపించుకుందాం అని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి అధికారం వచ్చినప్పటి నుంచి ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని తెలిపారు. ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన జగన్మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిగా గెలవాలని. రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. వెంకటగిరి నియో జకవర్గ పరిధిలోని చేనేత సభకు ప్రజలు భారీ సంఖ్యలో రావడంతో దిగ్విజయంగా జరిగిందని. ప్రజలు అండదండలు ఎల్లవేళలా జగన్మోహన్ రెడ్డికి ఉంటాయని తెలిపారు. సామాజిక సాధికార బస్సుయాత్ర వెంకటగిరి నుండి డక్కిలి మీదుగా రాపూరులో బహిరంగ సభ కు భారీగా ప్రజలు బ్రహ్మరథం పట్టి పూల వర్షంతో ఘన స్వాగతం పలికారని, ఈ యాత్ర విజయవంతంగా పూర్తి కావడంతో టీడీపీ నాయకులు చూడలేక పలు పుకార్లుగా, విమర్శిస్తున్నారని రాబోయే రోజుల్లో నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని అన్నారు. అదేవిధంగా గతంలో చంద్రబాబు నాయుడు ప ర్యటన ఉందని భారీ ఏర్పాట్లను చేశారని అదేవిధంగా అదేవిధంగా ఈనెల తొమ్మిదో తారీఖున తలపెట్టిన రా కదలి రా కార్యక్రమాన్ని వాయిదా వేయడానికి కారణం సామాజిక సాధికార బస్సుయాత్రేనని వచ్చిన జనసంద్రాన్ని చూసి ఒక్కసారిగా తెదేపా నేతలు ఉలిక్కిపడ్డారని అన్నారు. రానున్న 2024 ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డిని ప్రజలు ముఖ్యమంత్రిగా గెలిపించుకొని అదేవిధంగా వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యేగా నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డిని భారీ మెజారిటీతో ప్రజలు గెలిపించుకుంటారని అన్నారు.

# నిరుపయోగంగా మలమూత్ర విసర్జనశాల



**వరదయ్యపాలెం, జనవరి 7 (శ్రీచక్ర) :**

వరదయ్యపాలెం మండలం బస్టాండ్ ఆవరణంలో ఇబ్బంది పడుతున ప్రయాణికులు,ఆర్టీసీ డ్రైవర్లు కనీసం మూత్ర విసర్జనశాల ఎక్కడ ఉందే తేలుసుకోవాలన్న వాహనాలు అడ్డాలు. వరదయ్య పాళెం బస్టాండ్ ఆవరణంలో ఉన్నంటు వంటి మూత్ర శాలలో సరి అయిన పరిరక్షణ లేక మూతలు పడ్డాయి.దీనీతో ప్రయాణికులు ఆర్టీసీ డ్రైవర్ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రత్యేక ప్రతిభవంతుడు వరదరాజు అనే అతను ఎంతో కొంత వచ్చేవారు. ప్రయాణికులు నుంచి చిల్లర తీసుకొని మూత్రశాలను పరిశుభ్రం చేసేవాడు. ఇటీవల ఆయన మరణంతో మూత్రశాలను మూసి ఉండడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆర్టీసీ డిపో వారు స్పందించి మల. మూత్ర విసర్జన సాల ఉపయోగంలోకి రావాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# తూర్పు తీర గ్రామ రోడ్లకు మరమ్మతులు

- బస్సులు నడిచే విదంగా చెర్యలు
- వేనాడు,పెర్నాడు కు సీసీ రోడ్లకు ప్రయత్నాలు
- ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య వెల్లడి



**సూళ్లూరుపేట ప్రతినిధి, జనవరి 7 (శ్రీచక్ర) :**

సూళ్లూరుపేట మండలం లోని తూర్పు తీర గ్రామాలైన పెర్నాడు, కోరింది, కొల్లపట్టు, వేనాడు గ్రామాల రోడ్లకు మరమ్మతులు చేయనున్నట్లు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తెలిపారు. ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల కురిసిన బారి వర్షాల కారణముగా తూర్పు తీర గ్రామాల రోడ్లు దెబ్బతిన్నయని దీనివల్ల ఈ గ్రామాలకు బస్సులు కూడా నడవడం లేదని తన దృష్టికి తెచ్చారని ఆయన తెలిపారు. అధికారులతో మాట్లాడి వెంటనే రోడ్ల మరమ్మత్తులకు ఏర్పాటు చేసినట్లు వెంటనే బస్సులు కూడా నడిచేలా చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలియజేసారు. ఈ సమావేశంలో ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి,కౌన్సిలర్ మిజురు రామకృష్ణ రెడ్డి, వైసీపీ నేతలు జెట్టి వేణు యాదవ్, చిలకా యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనారిటీలకు తీవ్ర అన్యాయం చేసిన జగన్

- ముస్లిం సోదర సోదరీమణుల ఆధర అభిమానాలను ఎన్నటికీ మరువలేను
- బొల్లినేని సమక్షంలో టిడిపిలో చేరిన వైసీపీ సీనియర్ నేత షేక్ సందాని భాష



**ఉదయగిరి, జనవరి 8 (శ్రీచక్ర) :**

ముస్లిం మైనార్టీలను జగన్మోహన్ రెడ్డి మోసం చేస్తూనే ఉన్నారని వారిని కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తూ సంక్షేమాన్ని విస్మరిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఉదయగిరి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బొల్లినేని వెంకట రామారావు ఆరోపించారు. ఉదయగిరి పట్టణంలో దిలార్ బావి వీధిలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ, ప్రజా దీవెన యాత్ర కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముస్లిం సోదర సోదరీమణులు తన పై చూపుతున్న ఆధర అభిమానాలను ఎప్పటికీ మర్చిపోలేనని తెలిపారు. అనంతరం వైసిపి ముస్లిం మైనార్టీ నేత షేక్ సంధాని భాష 50 కుటుంబాలతో బొల్లినేని వెంకట రామారావు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా సందాన్ని భాష మాట్లాడుతూ వైసిపి నుంచి టిడిపిలోకి రావడం సొంత ఇంటికి వచ్చినట్లు ఉందని ఆయన తెలిపారు. పార్టీలో ఆయనకు సముచిత స్థానం కల్పిస్తామని బొల్లినేని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బయన్న యూనిట్ ఇంచార్జ్ రియాజ్, సంధాని భాష, మండల నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సంక్షేమానికి పెద్దపీట

- బొల్లినేనితో ప్రజా దీవెన యాత్రలో చురుకుగా పాల్గొన్న మహిళలు



**ఉదయగిరి, జనవరి 8 (శ్రీచక్ర) :**

మహిళా సంక్షేమానికి చంద్రబాబు నాయుడు పెద్దపేట వేస్తున్నారని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మహిళా సంక్షేమం కోసం ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, మహాశక్తి అంటూ అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి మహిళలను మహాశక్తిగా ఎదిగేలా చేస్తారని మాజీ శాసనసభ్యులు ఉదయగిరి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ బొల్లినేని వెంకట రామారావు పేర్కొన్నారు. ఆదివారం నాడు ఉదయగిరి లోని దిలార్ విధిలో ప్రజా దీవెన యాత్ర కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేయనున్న సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ప్రచారం కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజా దీవెన యాత్రలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మరి కొంత మంది మహిళలు ముందుకు వచ్చి విక్టరీ సింబల్ చూపించడం తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు ఉత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగా బొల్లినేని మాట్లాడుతూ 2024లో అధికారంలోకి రాబోయేది తెలుగుదేశం పార్టీ అని ఎవరు అధైర్య పడకుండా ముందుకు సాగాలన్నారు. మహిళలకు పూర్తి భద్రత తెలుగుదేశం పార్టీలోనే అన్నారు. ఎన్నికల గడువు రెండు నెలలు మాత్రమే ఉన్నందున ప్రతి కార్యకర్త తెలుగుదేశం పార్టీ విజయం కొరకు కృషి చేయాలన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన వాగ్దానాలను కచ్చితంగా అమలు చేస్తామన్నారు. పురుషులు, మహిళలు ప్రజా దీవెన యాత్రలో పాల్గొని తెలుగుదేశం పార్టీకి జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కలివేల జ్యోతి, మండల కన్వీనర్ బయన్న, మైనారిటీ నాయకులు రియాజ్, యువ నాయకులు సందాని, సందాని భాష, మాలకొండయ్య, నల్లి పోగు రాజా, తదితర మండల నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# యానిమల్ సినిమాపై జావేద్ అక్తర్ సంచలన వ్యాఖ్యలు

ఎలాంటి సినిమాలు రావాలనేది నిర్ణయించాల్సింది ప్రేక్షకులేనని ప్రముఖ సినీ రచయిత జావేద్ అక్తర్ పేర్కొన్నారు. ఇటీవల బ్లాక్ బస్టర్ గా నిలిచిన యానిమల్ సినిమాను పరోక్షంగా ప్రస్తావిస్తూ ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి సినిమాలు భారీ విజయాన్ని నమోదు చేయడం ప్రమాదకరమని చెప్పారు. యానిమల్ సినిమాలోని ఓ సన్నివేశాన్ని ఉదాహరణగా చెబుతూ.. హీరో తన ప్రేమను నిరూపించుకోవడానికి హీరోయిన్ ను బూట్లు నాకాలని అడగడం, మహిళలను చెంపదెబ్బ కొట్టడం సరైనదేనని చెప్పడం.. వంటి సీన్లు ఉన్నప్పటికీ ఆ సినిమా సూపర్ డూపర్ హిట్ గా మారిందని, ఇలాంటి సినిమాలు ప్రమాదకరమని అక్తర్ చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో సినిమా నిర్మాతలకన్నా వాటిని ఆదరించే ప్రేక్షకులకే ఎక్కువ బాధ్యత ఉందని జావేద్ అక్తర్ అభిప్రాయపడ్డారు. నిర్మాతలు ఎలాంటి సినిమాలు తీయాలనేది ప్రేక్షకులపైనే ఆధారపడి ఉంటుందని, ప్రేక్షకాదరణను బట్టే సినిమాలను నిర్మిస్తారని వివరించారు. సినిమాలలో చూపించే విలువలు, నైతికతను గమనించి వాటిని ఆదరించాలా లేక తిరస్కరించాలా అనేది ప్రేక్షకుల చేతుల్లోనే ఉంటుందన్నారు. ప్రస్తుతం సినీ రచయితలు సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నారని, స్క్రీన్ పై ఎలాంటి హీరోను నిలబెట్టాలని మదనపడుతున్నారని చెప్పారు. గతంలో ధనవంతులను చెడుగా, పేద వాళ్లను మంచివాళ్లుగా సినిమాలలో చూపించేవారని అక్తర్ గుర్తుచేశారు. మారిన పరిస్థితులలో పేద వాళ్లు కూడా ధనవంతులుగా మారుతున్నారని, దీంతో ధనవంతులను చెడుగా చూపించే పరిస్థితి ప్రస్తుతం లేదని ఆయన పేర్కొన్నారు.

# జాన్వీకి అమ్మలా..అక్కలా ఆమె!



అప్పటి నుంచి జాన్వీ దృష్టిలో ఖుషీ కపూర్ తల్లిలా మారిపోయింది. ఈ విషయాన్ని స్వయంగా జాన్వీ మరోసారి గుర్తు చేసుకుంది. అమ్మ స్థానాన్ని చెల్లెలు తీసుకుంది. అక్క స్థానాన్ని చెల్లెలు తీసుకుంది. ఆమెకిప్పుడు అమ్మ-అక్కా-చెల్లి సర్వస్వం తానై జీవిస్తుంది. వయసులో చిన్నదైన మనసు ఎంత పెద్దతై ఆ చెల్లి అంతటి ప్రేమానురాగాలు కురిపిస్తుంది. కుటుంబమంటే ఎంత ప్రేమ లేకపోతే తన స్వేచ్ఛని సైతం పక్కనబెట్టి అక్క కోసం తన బాధని దిగమింగుకుంటుంది. నిజంగా ఈ చెల్లి-అక్కా కథ వింటే? ఎంతో స్ఫూర్తిదాయకంగానూ అనిపి స్తుంది. ఇంతకీ ఎవరా అక్కా-చెల్లి అంటే వివరాల్లోకి వెళ్లాల్సిందే. అతిలోక సుందరి శ్రీదేవి మర ణంతో జాన్వీక పూర్-ఖుషీ కపూర్ తల్లి లేని బిడ్డలయ్యారు. దీంతో తల్లితండ్రి బాధ్యతలు బోనీకపూర్ తీసుకు న్నారు. అన్ని రకాల సౌకర్యాలు కల్పించినప్పటికీ తల్లి స్థానాన్ని మాత్రం ఆయన తిరిగి తేలేరు కదా? ఓ మహిళగా అన్ని రకాల బాధ్యతలు ఆయన నిర్వర్తించలేరుగా. అందుకే ఆ స్థానాన్ని ఖుషీ కపూర్ తీసుకుంది.

టాలీవుడ్ కి దూరమవుతున్న బుట్ట బొమ్మ..! వయసులో చిన్నదైన మనసు ఎంత పెద్దది అన్నది ఈ కథ తెలిస్తే ఆశ్చర్యపోవడం ఖాయం. ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో జాన్వీ తల్లి మరణం సమయంలో చెల్లెలు ఎంతగా నిబ్బరంగా నిలబడి తనకి వ్యక్తిగత ధైర్యాన్ని ఇచ్చిందో రివీల్ చేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి జాన్వీ దృష్టిలో ఖుషీ కపూర్ తల్లిలా మారిపోయింది. ఈ విషయాన్ని స్వయంగా జాన్వీ మరోసారి గుర్తు చేసుకుంది. ‘అమ్మ వదిలివెళ్లాక ఆ స్థానం నా చెల్లెలు ఖుషి తీసేసుకుంది. అమ్మలేని లోటు నాకు లేదు. నాది అమ్మ పోలిక.. ఖుషీది మా అమ్మమ్మ పోలిక. అందుకే ఖుషీ అంటే అమ్మకు ఎక్కువ ఇష్టం. ‘ఇది మా అమ్మ’ అంటూ ఎప్పుడూ అంటూ ఉండేది. ఇప్పుడు అమ్మ లేదు. అమ్మ పోలికలతో ఉన్న నాకు అమ్మమ్మ పోలికలతో ఉన్న ఖుషి అమ్మ అయింది. ఇదే యాదృ చ్ఛికం అనుకుంటే. మా ఇద్దరి ఇష్టాయిష్టాలు అమ్మకు బాగా తెలుసు. అందుకే ఏ విషయంలోనూ మాకు లోటుండేదికాదు. దానికి కారణం ఖుషి. అయితే.. తన ఇష్టాయిష్టాలు నాకు తెలీదు. నిజం చెప్పాలంటే నేను తనని పట్టించుకోను. కానీ తను విశాలంగా ఆలోచించే మనిషి. నాకంటే మూడేళ్లు చిన్నదైనా తనకు పరిపక్వత ఎక్కువ. అందుకే తనెప్పుడూ బాగానే ఉంటుందన్నది నా నమ్మకం’ అని జాన్వీ తెలిపింది.

# టాలీవుడ్‌కి దూరమవుతున్న బుట్ట బొమ్మ..!

మొన్నటిదాకా స్టార్ సినిమా అంటే ముందు పూజా హెగ్దేని హీరోయిన్ గా అనుకున్నాక ఆమె డేట్స్ అడ్జెస్ట్ కాకపోతే వేరే హీరోయిన్ కోసం వెళ్లేవారు. మొన్నటిదాకా స్టార్ సినిమా అంటే ముందు పూజా హెగ్దేని హీరోయిన్ గా అనుకున్నాక ఆమె డేట్స్ అడ్జెస్ట్ కాకపోతే వేరే హీరోయిన్ కోసం వెళ్లేవారు. లాస్ట్ ఇయర్ వరకు తెలుగులో సూపర్ ఫామ్ లో ఉన్న పూజా హెగ్దే సడెన్ గా ఇక్కడ ఖాళీ అయిపోయింది. మహేష్ గుంటూరు కారం సినిమాలో మొదట హీరోయిన్ గా పూజానే అనుకున్నా ఆ తర్వాత ఎందుకో ఆమె ప్లేస్ లో శ్రీ లీలని ఫిక్స్ చేశారు. గుంటూరు కారం నుంచి పూజా హెగ్దే కేవలం డేట్స్ అడ్జెస్ట్ చేయలేకనే సినిమా నుంచి తప్పుకుందని అంటున్నా మరో రీజన్ కూడా ఉందని కొందరు అంటున్నారు. 15 నెలల్లో సలార్-2ని తెచ్చేస్తారా? గుంటూరు కారం నుంచి ఎగ్జిట్ అయ్యాక స్టార్ సినిమాలు చాలా సెట్స్ మీదకు వెళ్తున్నా కనీసం పూజా హెగ్దే పేరు కూడా వారి నోట వినిపించడం లేదు. అప్పుడే పూజా హెగ్దే బోర్ కొట్టేసిందా లేదా ఆమెను కాదనుకుంటున్నారా అన్నది తెలియదు కానీ పూజా హెగ్దేకి ప్రస్తుతం ఒక్కటంటే ఒక్క ఛాన్స్ లేదు. పూజా బేబీ నెక్స్ట్ సినిమా అప్డేట్ కోసం ఆమె ఫ్యాన్స్ అంతా ఎంతో ఈగర్ గా ఉన్నారు. కానీ ఆమెకు మాత్రం తెలుగు నుంచి ఒక్క ఆఫర్ కూడా రావట్లేదు. రిలీజ్ కు ముందే లాభాల బాటలో ‘హనుమాన్’! మొన్నామధ్య నాని సినిమాలో పూజా బేబీ హీరోయిన్ గా ఓకే అయినట్టు వార్తలు వచ్చినా ఆ వార్తల్లో కూడా ఎలాంటి వాస్తవం లేదని తెలుస్తుంది. రాధే శ్యాం, బీస్ట్, ఆచార్య మూడు వరుస ఫ్లాపులు పడటం వల్ల పూజా కి సౌత్ నుంచి ఒక్క ఆఫర్ రావట్లేదు. ఇక లాస్ట్ ఇయర్ బాలీవుడ్ లో చేసిన కిసి కా భాయ్ కిసి కి జాన్ సినిమా కూడా నిరాశపరచడంతో అక్కడ కూడా ఆఫర్లు మందగించాయి. ప్రస్తుతం దేవ అనే హిందీ సినిమాలో నటిస్తున్న పూజా హెగ్దే ఆ సినిమాతో తిరిగి ఫాం లోకి రావాలని చూస్తుంది. తెలుగు సినిమాలు పాన్ ఇండియా వైడ్ గా భారీ హిట్లు కొడుతున్న ఈ టైం లో పూజా హెగ్దే ఇక్కడ అవకాశాలు రాబట్టుకోలేకపోవడం చూస్తుంటే చిన్నగా అమ్మడు టాలీవుడ్ కి దూరమవుతున్నట్టుగా అనిపిస్తుంది. పూజా హెగ్దే సినిమాలో ఉంటే తన గ్లైలిషోతో ఎట్రాక్ట్ చేస్తూ సినిమాకు ప్లస్ అవుతుంది. కానీ ఇప్పుడు అమ్మడికి ఇక్కడ అవకాశాలు లేక వెనకబడింది.



# వైజాగ్ ఈవెంటులో సందడి చేసిన వెంకటేశ్!



వెంకటేశ్ హీరోగా ఈ నెల 13వ తేదీన థియేటర్లకు రావడానికి ‘సైంధవ్’ సినిమా రెడీ అవుతోంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ వైజాగ్ లో జరిగింది. ఈ వేదికపై వెంకటేశ్ మాట్లాడుతూ .. “ నా మొదటి సినిమా ‘కలియుగ పాండవులు’ సినిమాకి .. ఆ తరువాత ‘సుందర కాండ’ సినిమాకి ఇక్కడికి వచ్చాను. పెళ్లికాని ప్రసాద్ ఇక్కడి రోడ్లపైనే కదా తిరిగాడు. ‘గోపాల గోపాల కోసం పవన్ తో వచ్చాను .. ‘సీతమ్మవాకిట్లో’ కోసం మహేశ్ తో వచ్చాను” అన్నారు. ‘ సైంధవ్’ షూటింగు కూడా ఇక్కడ చేశాము .. ఇప్పుడు ఈ ఫంక్షన్ కోసం కూడా ఇక్కడికే వచ్చాము. ఇది అన్ని వయసుల వారు చూడవలసిన సినిమా .. అందరూ తప్పకుండా థియేటర్లకు రావాలి. గతంలో ఎమోషనల్ టచ్ తో నేను చేసిన సినిమాలను ఆదరించారు. ఈ సినిమాకి వచ్చినవారు తప్పకుండా కన్నీళ్లు పెట్టుకుంటారు” అని చెప్పారు. వెంకటేశ్ ఈ సినిమాలోని ‘షర్టు వేసుకున్న ప్రతివాడికీ ఒక కాలర్ ఉంటుందిరా ... కానీ ఆ కాలర్ ఎవడి మీద ఉందో చూసుకుని రెస్పెక్ట్ ఇవ్వాలిరా’ అనే డైలాగ్ చెప్పి అభిమానులను హుషారెత్తించారు. ఇక అందరూ హెల్త్ బాగా చూసుకోవాలనీ .. జీవితాన్ని సీరియస్ గా తీసుకోవద్దని చెప్పారు. ఇక రామజోగయ్య శాస్త్రి తాను రాసిన ‘బుజ్జికొండ’ పాటను స్టేజ్ పై ఆలపించారు.

Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**